




వెదురుకుప్పం మండలం పచ్చికాపల్లం పంచాయతీ కోణంగిపల్లెలో గురువారం జల్లికట్టు వేడుకగా జరిగింది. గిత్తలను అలంకరించి, వాటి కొమ్ములకు వివిధ రకాల పట్టీలను కట్టి అల్లివైపు వదిలారు.యువకులు ఆ గిత్తలను నిలువరించి పట్టీలను దక్కించుకునే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో గిత్తల కింద యువకులు పడి స్వల్పగాయాలకు గురయ్యారు.

- వెదురుకుప్పం, ఆంధ్రజ్యోతి


పండుగపూట జల్లికట్టు



- ఉమ్మడి చిత్తూరు జిల్లాపై నెలకు రూ.28 కోట్ల అదనపు విద్యుత్ చార్జీల భారం
- జగన్ హయాంలో ఎడాపెడా విద్యుత్తు కొనుగోళ్లు
- మూడు రకాల అదనపు వడ్డనలతో రూ.145 కోట్ల భారం
- ఇప్పుడూ తప్పని ఇంధన సర్దుబాటు ఛార్జీల భారం
- ఈ నెల నుంచి 15నెలలు మోయాల్సిందే

వైసీపీ పాపం...

ఇప్పుడయ్యింది శాపం!



- ఉమ్మడి చిత్తూరు జిల్లాలో గృహ సర్వీసులు: 13,73,346
- వాణిజ్య: 1,61,215
- ఎల్‌టీ: 19,22,041
- పరిశ్రమలు: 21,117
- వ్యవసాయ: 3,17,709
- ప్రభుత్వ సర్వీసులు: 46,690
- హెచ్‌టీ: 1906

చిత్తూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రకరకాల పేర్లతో అధిక విద్యుత్ బిల్లులు వసూలు చేసి వినియోగదారుల నడ్డి విరిచింది. ఇప్పుడూ అప్పటి పాపం వినియోగదారులను వెంటాడుతోంది. 2022-23లో అధిక ధరకు బహిరంగ మార్కెట్‌లో ఎడాపెడా విద్యుత్తు కొనడంతో రూ.6,072 కోట్ల అదనపు ఛార్జీల భారాన్ని జనం మోయక తప్పడం లేదు. ఇంధన సర్దుబాటు ఛార్జీల (ఎఫ్‌పీపీసీఏ) కింద ఆ మొత్తాన్ని ప్రజల నుంచి వసూలు చేసుకునేందుకు డిస్కమ్‌లకు రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) అనుమతిస్తూ ఇటీవల ఉత్తర్వులిచ్చింది. ఈ మొత్తాన్ని నవంబరులో వినియోగదారులు వాడిన విద్యుత్తుకు జారీ చేసే బిల్లు మొదలుకుని 15 నెలలు వసూలు చేయాలని డిస్కమ్‌లను ఆదేశించింది. ఈ ప్రకారం 2026 జనవరి వరకు ఈ భారాన్ని ప్రజలు భరించాల్సి వస్తోంది.రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదించిన వీటీపీఎస్, కృష్ణపట్నం మూడో యూనిట్ థర్మల్ విద్యుత్తు కేంద్రాలను జగన్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడంతో డిస్కమ్‌లు బహిరంగ మార్కెట్‌లో అధిక ధరలకు విద్యుత్తు కొనుగోలు చేయాల్సివచ్చింది.

● ప్రజలపై రూ.427 కోట్ల భారం

ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అన్ని రకాల విద్యుత్తు వినియోగదారుల మీద ఇంధన సర్దుబాటు ఛార్జీలతో నెలకు రూ.28 కోట్ల భారం పడనుంది. నవంబరు నుంచి 2026 జనవరి వరకు వసూలు చేయనున్న మొత్తం రూ.427 కోట్లుగా కానుంది. ఈ నెల నుంచి వినియోగదారులు వాడే ప్రతి యూనిట్ మీదా రూ.1.21 మేర అదనంగా వసూలు చేయనున్నారు. అంటే సగటున వంద యూనిట్ల విద్యుత్తును వాడే వినియోగదారులు ఇక నుంచి ప్రతి నెలా రూ.121 అధికంగా చెల్లించాల్సి ఉంటుంది. 200 యూనిట్లు వాడేవారు రూ.242 అదనంగా చెల్లించక తప్పదు.

● మూడు రకాలుగా అదనపు వసూళ్లు చేసిన వైసీపీ

వైసీపీ ప్రభుత్వం గతంలో మూడు రకాల కొత్త ఛార్జీలను వసూలు చేసేది.అప్పటిదాకా ఫిక్స్‌డ్ ఛార్జెస్, కస్టమర్ ఛార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీలను వసూలు చేస్తుండగా.. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ఆ మూడింటితో పాటు అదనంగా ఎఫ్‌పీపీసీఏ (2021), ఎఫ్‌పీపీసీఏ (2023), ట్రూఅప్ ఛార్జెస్‌ను వసూలు చేసేది. అంటే మనం వాడే కరెంటుకు అదనంగా ఈ ఆరు రకాల ఛార్జీలను చెల్లించే పరిస్థితి ఉండేది. 2022 ఆగస్టు నుంచి 2025 జూలై వరకు, మొత్తం మూడేళ్ల పాటు ఈ ట్రూఅప్ ఛార్జెస్ బాదుడును ప్రజలు భరించక తప్పదు. ఇటీవల ఎఫ్‌పీపీసీఏ (2021) ఛార్జీల వసూలు పూర్తయింది. మళ్లీ ఇప్పుడు కొత్త బాదుడు ప్రారంభమైంది.

● వైసీపీ హయాంలో ఏడాదికి రూ.145 కోట్ల భారం

వైసీపీ ప్రభుత్వ హయాంలో అదనంగా వసూలు చేసిన మూడు ఛార్జీలతో ఏడాదికి జిల్లా ప్రజల మీద రూ.145 కోట్ల భారం పడేది. ఇప్పటికీ ఆ భారం అటుఇటుగా కొనసాగుతూనే ఉంది. ట్రూఅప్ ఛార్జెస్ ద్వారా మాత్రమే ఏడాదికి రూ.25 కోట్లు చొప్పున, మొత్తం మూడేళ్లలో రూ.75 కోట్ల భారం పడింది. అలాగే, ఎఫ్‌పీపీసీఏ (2021) ద్వారా ఏడాదికి రూ.20 కోట్లు, ఎఫ్‌పీపీసీఏ (2023) ద్వారా ఏడాదికి సుమారు రూ.వంద కోట్లు అదనంగా భారం పడింది. మొత్తంగా ఒక్క ఏడాదికి ఉమ్మడి జిల్లా ప్రజల నెత్తిన రూ.145 కోట్ల భారం పడింది.ఇటీవల ఎఫ్‌పీపీసీఏ (2021) ఛార్జీల వసూలు పూర్తయిన విషయం తెలిసిందే.



చిత్తూరు కట్టమంచి కులందేశ్వరాలయంలో కేదారేశ్వరీ వ్రతం

ఆనందోత్సాహాల దీపావళి

ఐరాల(కాణిపాకం)/చిత్తూరు కల్చరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా దీపావళి పండుగను జనం వేడుకగా జరుపుకున్నారు.బుధవారమే చతుర్థశి, అమావాస్య రావడంతో ఉదయం నరక చతుర్థశి నిర్వహించుకుని మధ్యాహ్నం నుంచి గురువారం మధ్యాహ్నం వరకు కేదారేశ్వర నోములు నోచుకున్నారు. ఆశ్వయుజ మాసం చివరి రోజు అమావాస్య రావడంతో బుధ, గురువారాల్లో వర్తక వాణిజ్య కార్యాలయాలతో పాటు ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయుధ పూజ నిర్వహించారు. స్వయంభు కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న మరగదాంబిక సమేత మణికంఠేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం కేదారినాథగౌరీ వ్రతాన్ని నిర్వహించారు. ఆలయ పరిసర గ్రామాలకు చెందిన వందలాదిమంది మహిళలు హాజరయ్యారు. మణికంఠేశ్వరుడికి పూజలు నిర్వహించాక ఆలయ ప్రాంగణంలో మహిళలు వ్రతాన్ని ఆచరించారు. ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు వాసు, కోదండపాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్ రవి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు జగన్ దెబ్బ

● ఐచ్ఛిక సెలవు కట్

చిత్తూరు కలెక్టరేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): నరక చతుర్థశి, దీపావళి పండుగలకు గతంలో ప్రభుత్వం రెండ్రోజులపాటు సెలవులిచ్చేది. అయితే 2024 సంవత్సరానికి సంబంధించి సెలవులను 2023 డిసెంబరులో అప్పటి జగన్ ప్రభుత్వం ప్రకటించేసింది. దీనిప్రకారం గురువారం నరకచతుర్థశికి సెలవు ఇచ్చి, శుక్రవారం వచ్చిన దీపావళి పండుగకు ఐచ్ఛిక సెలవును ఎత్తేసింది. శుక్రవారం నోములు నోచుకునే సంప్రదాయం ఉండటంతో కొందరు ఉద్యోగులు సీఎల్ (క్యాజువల్ లీవ్) సెలవు పెట్టాల్సి వచ్చింది. ఈ కారణంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో 10-15 శాతం మంది ఉద్యోగులే విధులకు హాజరవగా,మహిళా ఉద్యోగులైతే ఐదు శాతానికే పరిమితమయ్యారు. ఇటీవల కొత్తగా వచ్చిన జిల్లా అధికారులు కూడా సెలవు పెట్టి సొంతూర్లకు వెళ్లిపోయారు.

అందుబాటులోకి నాన్ జ్యుడీషియల్ స్టాంపులు

చిత్తూర్ కలెక్టరేట్, నవంబరు1 (ఆంధ్రజ్యోతి): జనం ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న నాన్ జ్యుడీషియల్ స్టాంపు పత్రాలు జిల్లాకు చేరుకున్నాయి గత వైసీపీ ప్రభుత్వం స్టాంపులు కొనుగోలు చేయలేక ఈ-స్టాంపింగ్ విధానాన్ని అమల్లోకి తెచ్చింది.. నాణ్యతలేని కాగితాలపై ముద్రించి స్టాంపులుగా విక్రయించిన సంగతి తెలిసిందే. నాన్ జ్యుడీషియల్ స్టాంప్‌ల విషయంలో జనం అసంతృప్తి వ్యక్తం చేసినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదు. నాసిరకం స్టాంపుల సమస్యను గుర్తించిన ప్రస్తుత కూటమి ప్రభుత్వం రూ.50, రూ.100 నాన్ జ్యుడీషియల్ స్టాంపులను తెప్పించి అన్ని జిల్లాలకు సరఫరా చేసింది.మన జిల్లాకు రూ.48లక్షల స్టాంపులు వచ్చాయి. ఇందులో 16 లక్షలు విలువైన రూ.50 స్టాంపులు, 32లక్షల విలువైన రూ.100 స్టాంపులు ఉన్నాయి. వీటిని విడతల వారీగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు కేటాయిస్తామని జిల్లా రిజిస్ట్రార్ మునిశంకరయ్య శుక్రవారం తెలిపారు.

వలంటీర్ల సమాచారం పంపండి

చిత్తూరు కలెక్టరేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రస్తుతం పనిచేస్తున్న వలంటీర్ల సమాచారాన్ని పంపాలని జిల్లా అధికారులకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందాయి. జిల్లా, శాసనసభ నియోజకవర్గం, మండలం, సచివాలయం, పంచాయతీల పేరు, కోడ్, వలంటీర్ పేరు, క్లస్టర్, సీఎ్‌ఫఎంఎస్ గుర్తింపు సంఖ్య, లింగం, సెల్‌ఫోన్ నెంబరు, విద్యార్హత, డీడీవో కోడ్ వివరాలను సేకరించి తక్షణమే అందజేయాలని మొన్న ఉత్తర్వులు జారీచేశారు. గత వైసీపీ పాలనలో 612 సచివాలయాల పరిధిలో 9,412 మంది వలంటీర్లను తీసుకున్నారు. వీరిలో కొందరు మానేయగా, మరికొందరిని తప్పించారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ తరఫున ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకుని 4,114 మంది రాజీనామా చేశారు. ప్రస్తుతం 5,298 మంది ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా, వీరికి నాలుగు నెలలుగా జీతాలు అందలేదని సమాచారం.




కాణిపాకంలోని మణికంఠేశ్వర స్వామి ఆలయంలో కేదారినాథగౌరి వ్రతం - చిత్తూరు మొదలియార్ వీధిలోని పిళ్లారిగుడిలో నోముల పండుగ

హామీలు నెరవేర్చడమే

చంద్రబాబు ధ్యేయం

● ఉచిత సిలిండర్ల పంపిణీలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



గుడిపాల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ప్రచార సభల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకెళుతున్నారని జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎం.రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. దీపం-2 కింద మహిళలకు ఉచిత వంట గ్యాస్ పంపిణీ కార్యక్రమం గుడిపాల మండలం నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణంలో శుక్రవారం ప్రారంభమైంది. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ సుమిత్ కుమార్ మంత్రికి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.మహిళలకు సిలిండర్లు పంపిణీ చేశాక మంత్రి మాట్లాడుతూ ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు మహిళలకు ఉచితంగా అందజేస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా జిల్లాలోని 5.43 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. వంట గ్యాస్ డెలివరీ అయిన 48 గంటల్లో లబ్ధిదారుల ఖాతాల్లో సబ్సిడీ నగదు జమవుతుందని స్పష్టం చేశారు. త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలను కూడా ప్రారంభించనున్నట్లు చెప్పారు. చిత్తూరు, పూతలపట్టు, జీడీ నెల్లూరు ఎమ్మెల్యేలు జగన్మోహన్, మురళీమోహన్, థామస్ మాట్లాడుతూ కలసికట్టుగా పనిచేసి చిత్తూరు జిల్లాకు పరిశ్రమలు తీసుకు వచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలకు సేవ చేయడానికి వచ్చామే తప్ప, దోచుకోవడానికి రాలేదని చెప్పారు. ఆర్డీవో శ్రీనివాసులు, డీఎస్వో శంకరన్, తహసీల్దారు చంద్రశేఖరరెడ్డి, ఎంపీడీవో శివరాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యేలు ఏఎస్ మనోహర్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

మా కార్యకర్తలను టచ్ చేసిన వాళ్లను వదలబోం

కూటమి పార్టీల కార్యకర్తలను టచ్ చేసినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి చెప్పారు. గుడిపాలలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకుని టీడీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించడమే కాక దాడులు చేయించారన్నారు.తమకు అధికారం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి ఆదేశాలమేరకు కక్షసాధింపు చర్యలకు పాల్పడకుండా ప్రజలకు ప్రశాంతమైన పాలన అందిస్తున్నామన్నారు.అయితే గతంలో తప్పుచేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు. , టీడీపీ నాయకులు సి.ఆర్. రాజన్,కాజూరు బాలాజి,పీటర్, హేమలత, బాలాజీ నాయుడు,మండల టీడీపీ అధ్యక్షుడు సుబ్రమణ్యం నాయుడు, చెన్నకేశవులు నాయుడు,బాలాజి నాయుడు, నాగరాజ్ యాదవ్, జయదేవ నాయుడు, సుబ్రహ్మణ్య యాదవ్, హేమంత్ నాయుడు, అనిల్, సుమతి, మురళి,మురళీ నాయుడు, హరిబాబు, ఉదయ, చల్లా, శంకర్ చౌదరి, శరత్, అయ్యప్ప, జనసేన నాయకుడు రూప్‌కుమార్, బీజేపీ అధ్యక్షుడు ధనంజయ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు
కుప్పం/పుంగనూరు

జోరుగా టీడీపీ సభ్యత్వ నమోదు



కుప్పం రూరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కుప్పం మండలంలో టీడీపీ సభ్యత్వ నమోదు జోరుగా సాగుతోంది రూరల్ మండల పార్టీ అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దబంగారునత్తం, మల్లానూరు, మోట్లచేను, పైపాళ్యం తదితర గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు చేయించారు. కార్యక్రమంలో సర్పంచి రవి, వళ్లియప్ప, గోవిందస్వామి, బూత్ ఇన్‌ఛార్జిలు చంద్రశేఖర్, నాగార్జున, సంతానం, అన్నాదొరై, మహేశ్, రాజ్‌కుమార్, వెంకటేశ్, శివ, సుబ్రమణి పాల్గొన్నారు.

రేపు 'గండకి' పుస్తకావిష్కరణ

గంగవరం : ఈనెల 3న కళామందిరంలో ప్రముఖ కవి ఆర్.మాదవ్ ఐదవ పద్యకావ్యం 'గండకి' పుస్తకా విష్కరణ చేయనున్నట్లు తెలుగు సాహిత్య సాంస్కృ తిక సమితి అధ్యక్షుడు తులసీనాథం నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. సాహితీ ప్రియులు హాజరై జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభం






పలమనేరు, పుంగనూరులలో మహిళలకు గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేస్తున్న అమరనాథరెడ్డి, టీడీపీ నాయకులు

పలమనేరు, నవంబరు1 (ఆంధ్రజ్యోతి) : పలమనేరు మున్సిపాలిటీ గంటావూరులో శుక్రవారం సాయంత్రం టీడీపీ ఎన్నికల మ్యానిఫెస్టో సూపర్‌సిక్స్‌లో పేర్కొన్న ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాన్ని ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో భవాని, తహసీల్దార్ ఇన్బనాథన్, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, పలమనేరు, బాలాజి కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షుడు ఆర్.వి. బాలాజి, కౌన్సిలర్ శారద, టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఆర్బీసీ కుట్టి, పలువురు టీడీపీ, జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పుంగనూరు : ఎన్నికల హామీలను అమలు చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని టీడీపీ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం పుంగనూరు కొత్తఇండ్లులో ఉచిత సిలిండర్లను మహిళలకు అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర టీడీపీ బీసీసెల్ కార్యదర్శి ఎం.శ్రీకాంత్, నాయకులు సయ్యద్ సుహేల్‌బాషా, సీవీరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేయడంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు తీయిస్తున్నట్లు వివరించారు. సమావేశంలో తహసీల్దార్ రాము, టీడీపీ నాయకులు శ్రీనివాసులు, అబ్బాస్, చంద్ర, నౌషాద్, ఇమ్రాన్, అస్లాం, పర్వేజ్, చాంద్, నయూమ్ తదితరులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాలకు సేవే ఈశ్వర్ నాయుడి లక్ష్యం

- 30 ఏళ్లుగా సామాజిక సేవలో రాణింపు
- గ్రామీణ ప్రాంతం నుంచి పారిశ్రామికవేత్తగా ఎదిగిన వైనం
- రాజకీయాలతో మరింత సేవ చేయాలనే తపన
- 2009 'ఈశ్వర్ అభయ ట్రస్టు' ఏర్పాటు







30 ఏళ్లుగా ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ.. విద్య, వైద్య రంగాలకు ఎనలేని సేవలు అందిస్తున్నారు. రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా అట్టడుగు వర్గాలకు చెందిన ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. 'పారిశ్రామికవేత్తగా కొందరికే సేవ చేయొచ్చు.. రాజకీయాల ద్వారా అయితే ఎందరికో సేవ చేయొచ్చ'ని భావిస్తున్న ఈశ్వర్ నాయుడు జిల్లా ప్రజలకు సుపరిచితమే.

అంచలంచెలుగా ఎదిగి

పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం బొమ్మాయిపల్లె గ్రామానికి చెందిన ఈశ్వరనాయుడు ఓ సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. వ్యాపారవేత్తగా, బిల్డర్‌గా, పారిశ్రామికవేత్తగా అంచలంచెలుగా ఎదిగారు. ఏ స్థాయికి ఎదిగినా సొంత గడ్డను మరవకుండా జిల్లాలోని పలు ప్రాంతాల్లో 30 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. 2009లో 'ఈశ్వర్ అభయ ట్రస్టు' ఏర్పాటు చేసి అనేక మందికి మార్గదర్శకంగా నిలుస్తున్నారు.



• వివేకానంద, ఎన్టీఆర్, చంద్రబాబు స్ఫూర్తితో..

స్వామి వివేకానంద, టీడీపీ వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు స్ఫూర్తితో ఈ స్థాయికి ఎదిగానని ఈశ్వర్‌నాయుడు అంటున్నారు. సామాజిక న్యాయం, సమానత్వం వారితోనే అలవాటు చేసుకున్నారు. వారి నుంచి అలవరచుకున్న లక్షణాలే మానవతావాదిగా మార్చినట్లు చెప్పుకుంటున్నారు.

• విద్యా రంగానికి సేవలు..

బంగారుపాళ్యం, మొగిలి, పలమనేరు, పూతలపట్టు మండలాల్లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందిస్తూ, మెరుగైన విద్యాభ్యాసం కోసం పుస్తకాలు, ఫీజులు, స్టేషనరీ వంటివి పంపిణీ చేస్తున్నారు. ఆయా పాఠశాలల అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేశారు.

• వైద్య రంగంలో..

రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల ప్రముఖ వైద్య సంస్థల్లోని డాక్టర్లతో వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. కరోనా సమయాల్లో జిల్లాతో పాటు బెంగుళూరులోనూ కొవిడ్ కిట్లను పంపిణీ చేశారు.

• ఆధ్యాత్మిక రంగంలో..

పలు పురాతన ఆలయాలకు జీవనోద్ధరణతో పాటు 30 ఏళ్లుగా మొగిలి గ్రామంలోని మొగిలీశ్వర ఆలయానికి ప్రతి ఏడాదీ రథోత్సవం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

• సాయం కోసం ఎల్లప్పుడూ సిద్ధం..

పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు, విద్యార్థులకు కుల మతాలకు అతీతంగా సాయం చేసేందుకు మా ట్రస్టు ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని ఆయన అంటున్నారు.

• విస్తృత పరిచయాలు..

చంద్రగిరి, పూతలపట్టు, చిత్తూరు, పీలేరు, పలమనేరు, బంగారుపాళ్యం, మొగిలి, వి.కోట, కుప్పం, పుంగనూరు, మదనపల్లె తదితర ప్రాంతాల్లో లోతైన పరిచయాలున్నాయి. బంధువర్గం, మిత్రవర్గం ఉంది. అలాగే సౌత్ బెంగుళూరులోని సర్జాపూర్, పద్మనాభనగర్, జయనగర్ ప్రాంతాల్లో ఈశ్వర్‌నాయుడు అంటే తెలియనివారు లేరు.

• రాజకీయ అనుభవం..

వ్యాపారవేత్తగా, పారిశ్రామికవేత్తగా అంచలంచెలుగా ఎదిగిన ఈశ్వర్‌నాయుడికి రాజకీయ అనుభవం కూడా ఉంది. గతంలో చిత్తూరులో ఎమ్మెల్యే సత్యప్రభ, ఎంపీ శివప్రసాద్, పీలేరు కిశోర్‌కుమార్‌రెడ్డి గెలుపు కోసమే కాకుండా కర్ణాటక రాష్ట్రంలోని పద్మనాభనగర్, సౌత్ బెంగుళూరులోని బీజేపీ అభ్యర్థులు అశోక్, కృష్ణప్పల గెలుపు కోసం కృషి చేశారు. వారి ఎన్నికల ప్రచారాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 2014 ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించేందుకు కృషి చేశారు.

• 3 వేల మందికిపైగా ఉపాధి..

నిర్మాణ రంగంలో జీఆర్ కన్‌స్ట్రక్షన్, శ్రీ ఇండస్ట్రీస్, శ్రీ బ్లూ మెటల్స్ సంస్థలను ఏర్పాటు చేసి 250 మంది రెగ్యులర్ ఉద్యోగులకు, 3 వేల మందిపైగా కార్మికులకు జీవనోపాధి కల్పిస్తున్నారు. 25 ఏళ్లుగా జీఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ స్థాపించి 11 ప్రాజెక్టుల్లో, 45 లక్షల చదరపు అడుగుల్లో నిర్మాణాలు పూర్తి చేశారు. దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ కంపెనీగా నిలిచింది



(Advt)











రేపు నేత్ర చికిత్సా శిబిరం

పలమనేరు: పలమనేరు రిక్రియేషన్ క్లబ్ ఆవరణలో ఈనెల 3వ తేది ఉచిత నేత్రచికిత్సా శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చెన్నై శంకరనేత్రాలయ వైద్యులు మురళి పరీక్షలు నిర్వహిస్తారని, ఆపరేషన్లు అవసరమున్న వారికి చెన్నైలో ఉచితంగా ఆపరేషన్లు నిర్వహిస్తారని తెలిపారు. చెన్నై వెళ్లిరావడానికి ఉచిత వాహన సౌకర్యం కల్పిస్తారని తెలిపారు.

డ్రిప్ పరికరాల పంపిణీ

సోమల : ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులకు రాయితీ డ్రిప్ పరికరాలను ఉద్యాన శాఖ అధికారి సంతోషికుమారి అందజేశారు. 90 శాతం రాయితీతో ప్రభుత్వం అందజేస్తున్న పరికరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఏవో గాయత్రి, అస్త్ర కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సోమలలో రాష్ట్ర అవతరణ వేడుకలు

సోమల : సోమల ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సోమలలో ఆర్యవైశ్య సంఘం నేతలు వైవీ. వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో స్వీట్లు పంచారు. ఎంపీడీవో నారాయణ, ఈవోపీఆర్డీ లక్ష్మిదేవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరికి తీవ్ర గాయాలు

పుంగనూరు రూరల్: పుంగనూరు-రామసముద్రం మార్గంలో గురువారం సాయంత్రం జరిగిన రెండు వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. రామసముద్రం మండలం ఎం. గొల్లపల్లెకు చెందిన చిన్నరెడ్డెప్ప కుమారుడు వినోద్(26) ద్విచక్రవాహనంలో పుంగనూరుకు వస్తూ అదుపు తప్పి గొల్లపల్లె వద్ద బోల్తాపడ్డాడు. ఈ ప్రమాదంలో వినోద్ తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు చికిత్స నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అలాగే కడప జిల్లా మైదుకూరుకు చెందిన సుబ్బారావు కుమారుడు చెన్నకేశవులు(42) ద్విచక్రవాహనంలో రామసముద్రం నుంచి పుంగనూరుకు వస్తూ నరసాపురం వద్ద కుక్క అడ్డురావడంతో బోల్తాపడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు చికిత్స నిమిత్తం పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

మామిడి, టమోటా రైతులకు నేడు అవగాహన సదస్సు

కల్లూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం మందిరంలో శనివారం ఉదయం 10 గంటలకు మామిడి, టమోటా రైతులకు అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఉద్యానవనశాఖ అధికారిణి సంతోషికుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా ఉద్యానవనశాఖ అధికారి మధుసూదన్‌రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్త రామయ్య తదితరులు హాజరవుతారన్నారు. మామిడి, టమోటా పంటల్లో తెగుళ్లు, వాటి పరిష్కారంపై సలహాలు, సూచనలు అందజేస్తారన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

పలమనేరులో 95.19 శాతం పింఛన్ల పంపిణీ

పలమనేరు, నవంబరు1 (ఆంధ్రజ్యోతి) : పలమనేరు మున్సిపాలిటీలో శుక్రవారం సాయంత్రం వరకు 95.19 శాతం మందికి పెన్షన్లు పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తెలిపారు. మున్సిపాలిటీలో 4612 మందికి పెన్షన్లు పంపిణీ చేయాల్సి వుండగా శుక్రవారం సాయంత్రం వరకు 4390 మందికి పంపిణీ చేశామన్నారు. మిగిలినవారికి శనివారం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

బైరెడ్డిపల్లె పీహెచ్‌సీ తనిఖీ

బైరెడ్డిపల్లె, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): బైరెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని శుక్రవారం జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ప్రభావతీ దేవి తనిఖీ చేశారు. ఆస్పత్రిలో రికార్డులు పరిశీలించి సిబ్బందికి తగు సూచనలిచ్చారు. వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి గ్రామాల్లో అవగాహన కల్పించాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ విజయచందర్, జిల్లా డిమాలజిస్ట్ శ్రీవాణి, సీహెచ్‌వో అనురాధ, ఆరోగ్యవిద్యాధికారి సావిత్రి, వైద్యసిబ్బంది గోపి, జిలానీ, సారామతి, మాధవి పాల్గొన్నారు.

రకరకాల సేట్ బజ్జీలు!



చిత్తూరు నగరంలోని బజారువీధి చివరలో చిన్నపాటి కొట్టును శరవణ అనే వ్యక్తి నిర్వహిస్తున్నాడు. ఇతడిని సేట్ అని కూడా పిలుస్తారు. అందువల్ల ఆయన వేసే బజ్జీలకు సేట్ బజ్జీలు అనే పేరు వచ్చింది. ఈ బజ్జీల దుకాణం వద్ద సాయంత్రం ఐదు గంటలకే జనం వేచి ఉంటారు. మిరపకాయ, అరటికాయ, ఉర్లగడ, వంకాయ, సీమ వంకాయ, టమోటా, సమోసాతోపాటు మొత్తం 10 రకాల బజ్జీలను వేస్తుంటాడు.ఈ బజ్జీలకు ఓ రోజు వాడిన సన్‌ఫ్లవర్ ఆయిల్‌ను మరోరోజుకు వాడరు. రోజూ సాయంత్రం ఐదు నుంచి రాత్రి తొమ్మిది గంటల వరకు ఈ దుకాణం ఉంటుంది. సేట్ దగ్గర ఏ



బజ్జీ కొనుకున్నా 5రూపాయలే. శరవణను పలకరిస్తే.. 50 ఏళ్లుగా ఇక్కడే బజ్జీలు వేస్తున్నామని చెప్పాడు. బజ్జీలకు అవసరమైన సరుకులను కొని, ఇంట్లో శుభ్రం చేశాకే మెషిన్‌కు తీసుకెళ్లి పిండి దంచుకుంటామన్నారు.

- చిత్తూరు అర్బన్, ఆంధ్రజ్యోతి

సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సర్వర్ మొరాయింపు

సోమవారం వరకు ఇంతే అంటున్న అధికారులు

చిత్తూరు కలెక్టరేట్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సర్వర్ మొరాయించడంతో మంగళవారం నుంచి అన్నిరకాల సేవలకు అంతరాయం కొనసాగుతోంది. శుక్రవారం కూడా ఇదే పరిస్థితి ఉండటంతో ఎనిమిది సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఒక్క రిజిస్ట్రేషన్ కూడా జరగలేదు. కార్యాలయాలకు వచ్చిన కక్షిదారులు వేచి ఉండి చివరకు తమ కాకపోయేసరికి విసుగ్గా వెనుదిరుగుతున్నారు. సర్వర్ మొరాయింపుతో రిజిస్ట్రేషన్లు జరగక ప్రభుత్వ ఖజానాకు రూ.లక్షల ఆదాయానికి గండిపడుతోంది. గత వైసీపీ ప్రభుత్వం సర్వర్ నిర్వహణ బాధ్యతను ఓ ప్రైవేటు సంస్థకు అప్పగించింది. కూటమి ప్రభుత్వం వచ్చాక సర్వర్ నిర్వహణపై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలో సాంకేతిక కారణాలతో అంతరాయం కల్గుతున్నట్లు అధికారులు అంటున్నారు. ఇదే పరిస్థితి సోమవారం వరకు ఉంటుందని భావిస్తున్నారు.


చిత్తూరు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో వేచి ఉన్న కక్షిదారులు

వరసిద్ధుడి సేవలో గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి

ఐరాల(కాణిపాకం), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర నాథ్‌రాయ్ శుక్రవారం కాణిపాక వరసిద్ధుడిని దర్శించుకున్నారు. ఏఈవో రవీంద్రబాబు ఆలయ మర్యాదలతో ఆహ్వానించి.. స్వామి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. సూపరింటెండెంట్ కోదండపాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్ విఘ్నేష్, కాణిపాకం ఎస్‌ఐ ధరణీధర తదితరులు పాల్గొన్నారు.


న్యాయమూర్తికి జ్ఞాపికను అందిస్తున్న ఏఈవో రవీంద్రబాబు

పోలీసుల బ్యాండ్‌షో, కొవ్వొత్తుల ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ఎస్పీ తదితరులు

చిత్తూరు అర్బన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో భాగంగా గురువారం సాయంత్రం గాంధీ విగ్రహం వద్ద బ్యాండ్ షో, కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మణికంఠ మాట్లాడుతూ.. పోలీసు అమరవీరులకు ప్రతీకగా ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. గాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ర్యాలీ.. ఎంఎస్‌ఆర్ కూడలి నుంచి తిరిగి గాంధీ విగ్రహం వద్ద ముగిసింది. 250మంది పోలీసులు, హోంగార్డులు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు. ఏఎస్పీ శివానంద కిశోర్, డీఎస్పీలు సాయినాథ్, మహబూబ్ బాష, సీఐలు నెట్టికంఠయ్య, శ్రీధర్‌నాయుడు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

ష్యూరిటీలు సమర్పించిన ఎంపీ మిథున్

పలమనేరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి) :ఈ ఏడాది జూలై17న పుంగనూరులో జరిగిన గొడవలకు సంబంధించి పోలీసులు నమోదు చేసిన కేసుల్లో హైకోర్టునుంచి బెయిల్ పొందిన రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి శుక్రవారం పలమనేరు డీఎస్పీ ప్రభాకర్‌ను కలిశారు. ఈ సందర్భంగా హైకోర్టు ఆదేశాల మేరకు ఆయన ఇద్దరు ష్యూరిటీలను డీఎస్పీకి సమర్పించారు. ప్రతినెలా 1వతేది, 15వతేది విచారణ అధికారి ముందు హాజరై సంతకాలు చేయాలన్న హైకోర్టు ఆదేశాల మేరకు ఆయన డీఎస్పీ ఎదుట సంతకాలు చేశారు. ఆయనతో పాటు హైకోర్టునుంచి ముందస్తు బెయిల్ పొందిన పుంగనూరు కేసుల్లో నిందితులైన పుంగనూరుకు చెందిన నవీన్‌కుమార్, తిరుపతికి చెందిన హరిప్రసాద్ రెడ్డి కూడా డీఎస్పీ ముందు హాజరై ఇద్దరు ష్యూరిటీలను సమర్పించి సంతకాలు చేశారు. మిథున్‌రెడ్డి వెంట జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్యేలు వెంకటేగౌడ, సునీల్‌కుమార్ వున్నారు.


డీఎస్పీ కార్యాలయంలో ఎంపీ మిథున్‌రెడ్డి, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు తదితరులు

విద్యుదాఘాతంతో ఎలక్ట్రీషియన్ మృతి

బంగారుపాళ్యం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఓ ఎలక్ట్రీషియన్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. బంగారుపాళ్యంలోని బీసీ కాలనీలో మొగిలీశ్వర కొత్త ఇల్లు నిర్మాణం చేపట్టాడు. వైరింగ్ పనులను నలగాంపల్లెకు చెందిన అరుణాచలం శెట్టి కుమారుడు జానకిరామ్ శెట్టికి అప్పజెప్పాడు. పనులు చేస్తుండగా ప్రమాదవశాత్తూ జానకిరామ్‌కు విద్యుత్ షాక్ తగిలింది. స్థానికులు వెంటనే ప్రభుత్వాస్పత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న టీడీపీ మండల అధ్యక్షుడు ఎన్‌పీ జయప్రకాష్, నాయకులు జయచంద్ర నాయుడు, సూరి నాయుడు, ధరణీ ప్రసాద్, జనార్దన్ గౌడ్, చిన్నయ్య, నాగరాజ్ గౌడ్ తదితరులు జానకిరామ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.


జానకిరామ్ శెట్టి (ఫైల్ ఫొటో)

అనుమానాస్పద స్థితిలో పెయింటర్ మృతి



బావిలో శవమై తేలిన వినోద్ - వినోద్ (ఫైల్ ఫొటో)

పలమనేరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పలమనేరు పట్టణం గాంధీనగర్‌కు చెందిన పెయింటర్ వినోద్(32) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. వినోద్ పలమనేరులోని షెరీతోట వెనుక ఉన్న వ్యవసాయ బావిలో తీవ్రగాయాలతో, తాళ్లతో కట్టిపడవేసి శవమై తేలాడు. దీంతో స్థానికులు వినోద్‌ను ఎవరో దారుణంగా హత్యచేసి తాళ్లతో కట్టి బావిలో పడవేసి వుంటారని అనుమానిస్తున్నారు. స్థానికుల సమాచారంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బావినుంచి వెలికితీసి పలమనేరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. భార్య నుంచి విడిపోవడంతో వినోద్ తన తల్లివద్దనే వుంటున్నాడు. పోలీసులు వినోద్ కేసును అనుమానాస్పద కేసుగా నమోదు చేశామని, మృతికి గల కారణాలు శవపరీక్షలో తేలనున్నట్లు చెబుతున్నారు.

టీటీడీ బోర్డులో భానుప్రకాష్‌రెడ్డికి దక్కిన చోటు

తిరుపతి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గత నెల 30వ తేదీన తిరుమల-తిరుపతి దేవస్థానాల పాలకమండలిని ఖరారు చేసిన రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం పాలకమండలి చైర్మన్, సభ్యులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తొలుత ఖరారైన పాలకమండలిలో 25 మందికి గానూ చైర్మన్, 23 మంది సభ్యులతో కలిపి 24 పేర్లే వుండగా శుక్రవారం వెలువడిన జీవోలో 24వ సభ్యునిగా తిరుపతి బీజేపీ నేత జి.భానుప్రకాష్‌రెడ్డిని పేర్కొన్నారు. ఇక ఎక్స్ అఫిషియో సభ్యుల విషయానికొస్తే నలుగురి పేర్లుండగా దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్, టీటీడీ ఈవోలకు అదనంగా తుడా చైర్ పర్సన్‌కు కూడా ఎక్స్ అఫిషియో సభ్యత్వం కల్పించారు.

పోరాట నేపథ్యం... పార్టీలో ప్రాబల్యం....

వెరసి భానుకు పదవి

బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా తరచూ ఎదురైన సందర్భాలలో పార్టీ గొంతుకను బలంగా వినిపించిన భానుప్రకాష్‌రెడ్డికి ఎట్టకేలకు తగిన గుర్తింపు, గౌరవం దక్కింది. హిందూ ధర్మ పరిరక్షణతో పాటు టీటీడీ ప్రయోజనాల కోసం ఆయన చెప్పుకోదగ్గ పోరాటం చేశారు. తిరుపతి కేంద్రంగా పార్టీ వాణి వినిపించడంతో పాటు అవసరమైన సందర్భాల్లో రోడ్డెక్కారు. ప్రత్యేకించి టీటీడీ ప్రయోజనాలకు, ప్రతిష్టలకు ఆయన పెద్ద పీట వేశారు. అందులో భాగంగా టీటీడీ నిధులను ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు మళ్లించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. తిరుపతి రూరల్ మండలంలో వకుళమాత ఆలయ స్థలాన్ని పరిరక్షించడంలో కీలక పాత్ర వహించారు. అలిపిరి వద్ద గోవూజ మందిరం ఏర్పాటు వెనుకా ఆయన కృషి వుంది. అలాగే టీటీడీ నిధులతో నడుస్తున్న స్విమ్స్, బర్డ్ తదితర ఆస్పత్రులను నేరుగా టీటీడీ నియంత్రణకు తేవడంలోనూ భానుప్రకాష్ రెడ్డి ప్రయత్నం వుంది. టీటీడీ యాత్రికుల కోసం తిరుచానూరు సమీపంలో నిర్మించిన పద్మావతీ నిలయాన్ని గత ప్రభుత్వం తిరుపతి కలెక్టరేట్ కోసం కేటాయించడాన్ని, నేరచరిత్ర కలిగిన వారిని టీటీడీ పాలక మండలిలో సభ్యులుగా నియమించడాన్ని, తిరుపతి అభివృద్ధికి రూ. వంద కోట్ల టీటీడీ నిధులను కేటాయించడాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ అంశాలపై హైకోర్టులో న్యాయపోరాటం సాగించారు. గత ఐదేళ్లలో టీటీడీలో జరిగిన నిబంధనల ఉల్లంఘన, నిధుల దుర్వినియోగం వంటి వాటిని ధాటిగా ఎదుర్కొన్నారు. ఓ దశలో అప్పటి అధికారులు ఆయనకు శ్రీవారి దర్శనాలు సైతం నిలిపివేసి వేధించారు. 2015-17 నడుమ రెండేళ్ల పాటు టీటీడీ పాలకమండలి సభ్యుడిగా పనిచేసిన భానుప్రకాష్‌రెడ్డికి దేవస్థానం వ్యవహారాలపై లోతైన అవగాహన వుంది. ఈ నేపథ్యానికి తోడు బీజేపీలో దేశవ్యాప్తంగా ఉన్నత స్థాయి నేతలతో సన్నిహిత సంబంధాలు వుండడం ఆయనకు అనుకూలంగా మారింది. బీజేపీ కోటాలో టీటీడీ బోర్డు మెంబరు పదవి కోసం ఆ పార్టీలో తీవ్ర పోటీ నెలకొనగా అవకాశం భానుప్రకాష్‌రెడ్డికి దక్కింది.



తిరుపతి ఎమ్మెల్యే అవకాశాలపై అనిశ్చితి

తిరుపతి ఎమ్మెల్యేకి టీటీడీ పాలక మండలిలో ప్రత్యేక ఆహ్వానితుడి హోదా దక్కుతుందా లేదా అన్నదానిపై అనిశ్చితి కొనసాగుతునే వుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం చిరంజీవి తిరుపతి ఎమ్మెల్యేగా వున్న సమయంలో ఆయనకు టీటీడీ బోర్డులో ప్రత్యేక ఆహ్వానితుడి హోదా కల్పించింది. తర్వాత వైసీపీ ప్రభుత్వం అప్పటి తిరుపతి ఎమ్మెల్యే కరుణాకర రెడ్డికి కూడా ఆ హోదా కల్పించింది. టీడీపీ ప్రభుత్వం గతంలో ఎప్పుడూ తిరుపతి ఎమ్మెల్యేకి స్పెషల్ ఇన్వైటీ హోదా ఇవ్వలేదు. దీంతో తాజా బోర్డులో ఆ హోదా ఇస్తారా ఇవ్వరా అన్నదానిపై స్పష్టత రాలేదు. దీనికోసం ప్రత్యేక ఆహ్వానితులను నియమించే దాకా నిరీక్షించాల్సి వుంది.

తుడా చైర్‌పర్సన్‌కు ఎక్స్ అఫిషియో సభ్యత్వంతో సజీవంగా టీడీపీ నేతల ఆశలు

రాష్ట్ర ప్రభుత్వం టీటీడీ పాలక మండలి నియామకంపై జీవో జారీ చేసిన నేపథ్యంలో జనసేన, బీజేపీ కోటాలు పూర్తయినట్టుగా భావించాల్సి వుంది. బోర్డులో టీడీపీకి సంబంధించిన సభ్యులు వున్నప్పటికీ తిరుపతికి చెందిన నేతలకు అవకాశం దక్కలేదు. అయితే జీవోలో తుడా చైర్మన్‌కు ఎక్స్ అఫిషియో సభ్యత్వం కల్పించడంతో తిరుపతి టీడీపీ నేతల ఆశలను సజీవంగా వుంచుతోంది. వాస్తవానికి ప్రత్యేక ఆహ్వానితుల ప్రస్తావన జీవోలో లేకపోయినా తదుపరి ఎప్పుడైనా ప్రభుత్వం ఇద్దరు లేదా ముగ్గురిని ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించే అవకాశముంది. ఢిల్లీ, ముంబై, చెన్నై, బెంగళూరు, హైదరాబాదు వంటి ఇతర ముఖ్య నగరాల్లోని ఆరు లోకల్ అడ్వైజరీ కమిటీల అధ్యక్షులను కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించే అవకాశమూ వుంది. అయితే ఆ కోటాలో తిరుపతి వారికి అవకాశం వుండదు కాబట్టి విడిగా నియమించే ప్రత్యేక ఆహ్వానితుల పదవులపైనే స్థానిక నేతలు ఆశపడుతున్నారు. కాకపోతే ప్రత్యేక ఆహ్వానితులుగా స్థానిక నేతలకు ఛాన్సు దొరకడం కొంచెం కష్టమనే చెప్పాలి. ఇక మిగిలిందల్లా తుడా చైర్మన్ పదవికి వున్న ఎక్స్ అఫిషియో సభ్యత్వమే. గతంలో ఎప్పుడూ టీడీపీ ప్రభుత్వం తుడా చైర్మన్‌కు టీటీడీలో సభ్యత్వం కల్పించిన దాఖలాలు లేవు. దీంతో ఇప్పుడు కూడా వుండదనే ఆశావహులు భావించారు. అయితే తాజా జీవోలో తుడా చైర్మన్‌కు ఎక్స్ అఫిషియో సభ్యత్వం కల్పించడంతో తుడా చైర్మన్ పదవికి క్రేజ్ పెరిగింది. ఆ పదవి పొందే వారికి డబుల్ బొనాంజా టైపులో టీటీడీ బోర్డు సభ్యత్వం కూడా దక్కనుంది. దీంతో ఇపుడు తిరుపతికి చెందిన ముఖ్య నేతల దృష్టి తుడా చైర్మన్ పదవిపై మళ్ళుతోంది. ఆ అదృష్టవంతులు ఎవరన్నది తేలడానికి మరికొంత కాలం వేచి చూడాల్సి వుంది.

తొలి రోజే 93 శాతం పింఛన్ల పంపిణీ

చిత్తూరు సెంట్రల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా తొలిరోజైన శుక్రవారం ఎన్టీఆర్ భరోసా పించన్లను 93 శాతం పంపిణీ చేశారు. జిల్లా ఇన్‌చార్జి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి చిత్తూరు 12వ డివిజన్‌లోని 190 రామాపురంలో లబ్ధిదారులకు పింఛను సొమ్ము అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అవ్వాతాతలకు పింఛన్లు భారీగా పెంచిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. జిల్లాలో 2,67,583 మంది లబ్ధిదారులుంటే, తొలిరోజున 2,50,304 మంది (93.54శాతం)కి గ్రామ, వార్డు సచివాలయల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేశారు. అంతకు ముందు మంత్రికి కలెక్టర్ సుమిత్ కుమార్ పుష్పగుచ్ఛం అందించి, స్వాగతం పలికారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, మేయర్ అముద, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కఠారి హేమలత, జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు, కమిషనర్ నరసింహప్రసాద్, నాయకులు వసంతకుమార్, బాలాజీ, బాబు, తదితరులు పాల్గొన్నారు.


వృద్ధురాలికి పింఛను సొమ్ము అందజేసిన మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

కుటుంబ కలహాలతో వివాహిత మృతి

పుంగనూరు రూరల్, నవంబరు1(ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో వివాహిత పురుగుల మందు తాగి బుధవారం అర్ధరాత్రి మృతి చెందింది. పుంగనూరు కొత్తయిండ్లులో గతంలో వలంటీర్‌గా పని చేసిన చంద్రకళ(26) సచివాలయ ఎడ్యుకేషన్ కార్యదర్శిగా పని చేస్తున్న అభిలాష్‌ను ప్రేమించి పెళ్లి చేసుకున్నట్టు కుటుంబసభ్యులు తెలిపారు. ఇద్దరి మధ్య మనస్పర్థలు రావడంతో పంటల కోసం తెచ్చిన పురుగుల మందు తాగి స్పృహ కోల్పోవడంతో తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం రాత్రి చంద్రకళ మృతి చెందింది. మృతదేహాన్ని పంచనామా నిమిత్తం పుంగనూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. చంద్రకళ మృతిపై పోలీసులు ఆరా తీసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

ఐరాల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఓ యువకుడు మృతి చెందాడు. ఈ సంఘటన ఐరాల మండలం చెంగనపల్లెలో జరిగింది. ఎస్‌ఐ నరసింహులు తెలిపిన వివరాల మేరకు.. చెంగనపల్లెకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ కృష్ణయ్య శాంతమ్మ దంపతుల పెద్ద కుమారుడు ధనంజయ(26) గురువారం సాయంత్రం ఇంటి మిద్దెపై దీపాలు పెట్టడానికి వెళ్లాడు. ఈ క్రమంలో మిద్దెపై లైటు కోసం ఏర్పాటు చేసిన ఇనుప కమ్మీని పట్టుకోగా, దానికి విద్యుత్ సరఫరా కావడంతో షాక్ కొట్టి స్పృహ కోల్పోయాడు. గమనించిన తల్లిదండ్రులు వెంటనే చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పోస్టుమార్టం నిర్వహించి శుక్రవారం మృతదేహాన్ని అప్పగించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ వివరించారు.


ధనంజయ(ఫైల్ ఫొటో)

శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా దీపావళి ఆస్థానం



తిరుమల, నవంబరు1(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం ఉదయం దీపావళి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ అర్చకులు, జీయంగార్లు, టీటీడీ ఉన్నతాధికారుల సమక్షంలో బంగారువాకిలి చెంత అగమోక్తంగా ఆస్థాన వేడుక నిర్వహించారు. ముందుగా ఆలయంలో మూలవిరాట్టుకు, ఉత్సవమూర్తులకు నూతన పట్టువస్త్రాలు సమర్పించి రూపాయి హారతి, ప్రత్యేక హారతులను నివేదించారు. సాయంత్రం స్వామి, అమ్మవార్లు సహస్రదీపాలంకరణ సేవలో పాల్గొని మాడవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు.టీటీడీ ఈవో శ్యామలరావు , అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్వో శ్రీధర్, డిప్యూటీ ఈవో లోకనాథం, పేష్కార్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేశ సమగ్రతకు పటేల్ కృషి మరువలేనిది: ఎస్పీ

చిత్తూరు అర్బన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దేశ రక్షణ, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి మరువలేనిదని ఎస్పీ మణికంఠ అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినంలో భాగంగా గురువారం నగరంలో ఐక్యతా పరుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎస్పీ శివానంద కిశోర్, డీఎస్పీ సాయినాథ్, ఏఆర్ డీఎస్పీ మహబూబ్ బాష, సీఐలు, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

కాణిపాకంలో భక్తుల రద్దీ


క్యూల్లో వేచి ఉన్న భక్తులు

ఐరాల(కాణిపాకం), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా కాణిపాక వరసిద్ధి వినాయక స్వామిని శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఉదయం నుంచి వందలాదిగా విచ్చేయడంతో ఆలయ క్యూలైన్లు నిండిపోయాయి. దర్శనానికి సుమారు మూడు గంటల సమయం పట్టింది. క్యూలైన్లలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏఈవో రవీంద్రబాబు పర్యవేక్షించారు.

పెన్షనర్లకు విజ్ఞప్తి

చిత్తూరు అర్బన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): '2024-25కు సంబంధించి పెన్షనర్లు.. ఇన్‌కమ్ ట్యాక్స్ సేవింగ్స్‌ను సీఎఫ్‌ఎంఎస్‌లో నమోదు చేసుకోవాలి. అలా చేసుకోనివారికి ఇన్‌కమ్ ట్యాక్స్ రికవరీ జరుగుతుంది' అని పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజన్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఇటీవల విజయవాడలో సీఎం చంద్రబాబును రాష్ట్ర నాయకులు పెన్షనర్ల సమస్యలు, పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని కోరగా సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు.

వైసీపీ టీడీపీ వర్గాల ఘర్షణ

సోమల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): సోమల మండలం ఆవులపల్లెలో వైసీపీ, టీడీపీ, జనసేన వర్గాల మధ్య శుక్రవారం సాయంత్రం ఘర్షణ జరిగింది. ఇరువర్గాల ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శివశంకర్ తెలిపారు. గ్రామంలో రేషన్ దుకాణం విషయంగా మాటామాటా పెరిగి ఘర్షణ పడ్డారు. వైసీపీకి చెందిన ప్రకాశ్, సురేశ్, భాస్కర్, కొండయ్య, టీడీపీ, జనసేనకు చెందిన రామయ్య, టీవీ రమణ, మనోజ్, పవన్‌కుమార్, సోమశేఖర్‌లపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.


ఎన్టీఆర్ విగ్రహావిష్కరణలో మంత్రి లోకేశ్‌తో కలిసి పాల్గొన్న భానుప్రకాష్

అట్లాంటాలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

నగరి నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): అమెరికాలోని అట్లాంటాలో ఎన్ఆర్‌ఐలు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. తెలుగు వాళ్లు జీవించి ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు చిరస్మరణీయంగా ఉంటుందని చెప్పారు. ఇక ఎన్టీఆర్ వారసుడిగా యువగళం పాదయాత్రను లోకేశ్ చేసి.. రాష్ట్రంలో టీడీపీకి ఊపు తీసుకొచ్చారన్నారు.



దీపావళి వేడుకల్లో మాజీ మంత్రి రోజా

నగరి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): వైసీపీ అధికారప్రతినిధి, మాజీ మంత్రి ఆర్కే. రోజా ఇంట్లో గురువారం దీపావళి వేడుకలను కుటుంబీకులతో కలిసి జరుపుకున్నారు.వాహనాలకు ఆయుధ పూజ చేశారు. ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. భర్త సెల్వమణి, కుమారుడు కృష్ణకౌశిక్ పాల్గొన్నారు.

శివాలయాలకు పోటెత్తిన భక్తులు





పలమనేరులో కాశీవిశ్వేశ్వరస్వామికి పూజలు నిర్వహిస్తున్న అర్చకులు, గౌరీవ్రత నోములు నోచుకొనేందుకు పోటెత్తిన మహిళలు, చౌడేపల్లెలోని మృత్యుంజయేశ్వరాలయంలో భక్తులు

పలమనేరు, నవంబరు1(ఆంధ్రజ్యోతి): దీపావళి పండుగ సందర్భంగా కేదారేశ్వర స్వామి నోములు నోచుకొనేందుకు శుక్రవారం పలమనేరు కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో మహిళా భక్తులు పోటెత్తారు. శుక్రవారం అర్చకులు కేదారేశ్వరస్వామి, అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించి విశేష అలంకరణలు చేశారు. స్వామి, అమ్మవారి ఉత్సవ విగ్రహాలను అలంకరించి అర్చకులు కేదారేశ్వర వ్రతం నిర్వహించారు. ఉదయం నుంచే వ్రతం నోచుకొనేందుకు భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. ఎండోమెంట్ సిబ్బంది ప్రత్యేక క్యూలు ఏర్పాటు చేశారు. మహిళా భక్తులు అమ్మవారిని దర్శించుకుని నోములు నోచుకొని వెళ్లారు.

కల్లూరు : పులిచెర్ల మండలం దేవళంపేట కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయం, కల్లూరు, చంద్రమౌళీశ్వరస్వామి ఆలయం, జాండ్రపేట మల్లేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కేదారేశ్వర వ్రతం వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. మహిళలు పూజా సామగ్రితో ఆలయాలకు చేరుకుని గౌరీమాతను ప్రతిష్ఠించి కేదారేశ్వర వ్రతం వేడుకలు ప్రారంభించారు. అర్చకుల మంత్రోచ్చరణల నడుమ అమ్మవారి వ్రతం నిర్వహించారు. దంపతులు ఒకరికొకరు వ్రతం చేసిన నోముదారాలను చేతులకు కట్టుకొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు.

సోమల : సోమల స్వయంభేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం కేదార్ నోములు జరుపుకొన్నారు అర్చకులు విద్యాసాగర్ గౌరీనోముల ప్రాధాన్యతను భక్తులకు వివరించారు. అలాగే మల్లేశ్వరస్వామి ఆలయం, కందూరు అర్ధనారీశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు జరిపి కేదార్ నోములు నోచుకున్నారు.

రొంపిచెర్ల : మండలంలోని రొంపిచెర్ల సిద్ధేశ్వరస్వామి, పెద్దగొట్టిగళ్లు శివాలయం, మోటుమల్లెల కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాలో కౌదారవ్రత నోములు నోచారు. పిల్లలు టపాకాయలు కాల్చుతూ ఉల్లాసంగా గడిపారు.

వి.కోట : పట్టణంలో వెలసిన దుర్గమాంబ ఆలయంలో గౌరమ్మను కొలువుదీర్చి కేదారేశ్వరగౌరీ వ్రతాన్ని ఆచరించారు. వ్రత ప్రాముఖ్యతను ప్రధానార్చకులు భాస్కర్‌శర్మ మహిళలకు వివరించారు. అనంతరం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి నోములు చెల్లించారు. జడ్పీ ఛైర్మన్ శ్రీనివాసులు కుటుంబ సమేతంగా హాజరై అమ్మవారికి నోములు చెల్లించుకున్నారు.

చౌడేపల్లె : స్థానిక బజారు వీధిలో వెలసిన మృత్యుంజయేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి అర్చకులు పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రజలు కేదారీశ్వర నోములు నోచుకోవటానికి రాగా అర్చకులు వారికి వ్రత కథను వివరించి నోములు వ్రతాన్ని భక్తులచే అచరింప చేశారు.

పుంగనూరు: కేదారేశ్వర నోముల వ్రతం సందర్భంగా శుక్రవారం పుంగనూరు, మండల పరిధిలోని శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు గౌరీదేవి వ్రత కథను వినిపించి నోముల పండుగ విశిష్టతను వివరించారు. స్థానిక భోగనంజుండేశ్వరస్వామి ఆలయం, అన్నపూర్ణాదేవి సమేత కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయం, నగరిలోని అఘోర వీరభద్ర స్వామి ఆలయం, సోమేశ్వర స్వామి ఆలయం, నెక్కొంది అగస్త్యేశ్వరస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

రామకుప్పం : పట్టణంలోని అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో పురోహితులు కేదారేశ్వరీదేవీ అమ్మవారిని ప్రతిష్ఠింపజేశారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చారు. వారిచే పురోహితులు సామూహిక కేదరేశ్వరీ వ్రతాలను ఆచరింపజేశారు.

సదుం : మండల ప్రజలు కేదారేశ్వర గౌరీ నోముల వ్రత పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇళ్లలో లక్ష్మీదేవిని కొలురుతీర్చి ప్రత్యేక పూజలు, నోములు నోచుకున్నారు. నడిగడ్డలోని జ్ఞానమల్లేశ్వర స్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది.



రామకుప్పంలో కొలువుదీరిన కేదారేశ్వరీదేవి



ప్రత్యేక అలంకరణలో గౌరీదేవి



దేవళంపేట కాశీవిశ్వేశ్వరాలయంలో...





పుంగనూరు, వి.కోటలోని అమ్మవారి ఆలయాల్లో జరిగిన కేదారేశ్వర నోముల వ్రతంలో పాల్గొన్న భక్తులు, జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు దంపతులు

టీటీడీ బోర్డులో సభ్యత్వం పూర్వజన్మ సుకృతం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పీఎస్ఎం, శాంతారాం తదితరులు

కుప్పం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కుప్పం నియోజకవర్గానికి చెందిన వైద్యం శాంతారాంకు టీటీడీ పాలకమండలి సభ్యత్వం లభించడం పూర్వజన్మ సుకృతమని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్.మునిరత్నం, చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి పి.మనోహర్, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టీడీపీ నియోజకవర్గ విస్తరణ కమిటీ అధ్యక్షుడు బీఆర్.సురేశ్‌బాబు అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశంలో వారు టీటీడీ పాలకమండలి సభ్యుడు శాంతారాంతో కలిసి మాట్లాడారు. శాంతారాం మాట్లాడుతూ టీటీడీ పాలకమండలి సభ్యత్వం లభించడం నాయీ బ్రాహ్మణులకు స్వామి సన్నిధిలో దక్కిన అపారమైన గౌరవంగా పేర్కొన్నారు. సమావేశంలో టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, క్లస్టర్ ఇన్‌ఛార్జి వీజీ.ప్రతాప్, పలువురు టీడీపీ, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు పాల్గొన్నారు.

కళాశాలకు జిమ్ పరికరాల వితరణ



పుంగనూరు రూరల్, నవంబరు1 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు శుభారాం ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి జిమ్ పరికరాలను శుక్రవారం ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కె.బాలసుబ్రహ్మణ్యం అందజేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు వ్యాయామం చేయడం వల్ల మానసికోల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు శ్రీనివాసులు, అనీల్, పీడీ రామ్‌కుమార్, బాలాజీ, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్వర్టుకు మరమ్మతులు చేయండి



భారీ వర్షాలతో గార్గేయ నదిపై ఏర్పాటు చేసిన తాత్కాలిక కల్వర్టు కొట్టుకుపోయింది. టీడీపీ నాయకులు చొరవ తీసుకుని పనులు వేగవంతంగా పూర్తి చేశారు. రాకపోకలు పునరుద్ధరించారు. పనులు పూర్తి చేసిన ఐదు గంటలకే మళ్లీ భారీ వర్షం కురిసి

సోమల, నవంబరు1 (ఆంధ్రజ్యోతి): పెద్ద ఉప్పరపల్లె - పేటూరు పంచాయతీ, అన్నెమ్మగారిపల్లె పంచాయతీలోని పలు గ్రామాలకు వెళ్లే కల్వర్టు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఇటీవల కురిసిన కల్వర్టు కొట్టుకుపోయింది. ఈక్రమంలో ఏడు గ్రామాల ప్రజలు పెద్దఉప్పరపల్లె, సోమల, ఇతర ప్రాంతాలకు రాలేకపోతున్నారు. అధికారులు స్పందించి ప్రజల రాకపోకలకు పనులు చేపట్టాలని కోరుతున్నారు.

కమ్మపల్లి వద్ద పంటలపై గజదాడులు



ఏనుగులు ధ్వంసం చేసిన వరిపంటను పరిశీలిస్తున్న ఎఫ్ఎస్ఓ

కల్లూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పులిచెర్ల మండలంలో పంటలపై గజదాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మండలంలోని కమ్మపల్లి పంచాయతీలో శుక్రవారం వేకువజామున వరి, వేరుశనగ పంటలను ధ్వంసం చేసిన ఏనుగులు నీటిపైపులను విరిచేశాయి. కమ్మపల్లిలో రమేష్‌నాయుడుకు చెందిన వరిపంట, శోభన్‌బాబుకు చెందిన వరిపంట, దొరస్వామినాయుడుకు చెందిన వరిపంటను ఏనుగుల గుంపు ధ్వంసం చేశాయి. వంకమద్దివారిపల్లిలో శ్రీనివాసులు రెడ్డికి చెందిన వేరుశనగ పంట, పశుగ్రాసం ధ్వంసం చేసిన ఏనుగులు నీటిపైపులను విరిచేశాయి. ఏనుగుల గుంపు ధ్వంసం చేసిన వరి, వేరుశనగ పంటలను ఫారెస్ట్ సెక్షన్ అధికారి మహమ్మద్ షఫి శుక్రవారం పరిశీలించారు. ఏనుగుల గుంపు భాకారాపేట అడవివైపు వెళ్లినట్లు అటవీ అధికారులు తెలిపారు.

సనాతన ధర్మాన్ని కాపాడకపోతే పోరాటం



బోడే రామచంద్రయాదవ్

పుంగనూరు, నవంబరు1(ఆంధ్రజ్యోతి): తిరుమలలో సనాతన ధర్మాన్ని టీటీడీ పాలకమండలి కాపాడకపోతే పోరాటం తప్పదని బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తిరుమల లడ్డూలో కల్తీ చేసి కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతీసిందని మండిపడ్డారు. తిరుమల లడ్డూ కల్తీ, అపచారాలపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు తెరలేపి ఎన్నో ఆరోపణలు చేశారన్నారు.టీటీడీ పాలకమండలిలో సొంత సామాజికవర్గానికి చెందిన, టీడీపీకి భజన చేస్తున్న మీడియా అధిపతికి ఛైర్మన్ పదవి ఇవ్వడం సరికాదన్నారు. బోర్డులో ఒక్కరిద్దరికి తప్ప మిగిలిన వారికి తిరుమల గురించి, స్వామివారి కైంకర్యాలు, ఆచారాలు, పద్ధతుల గురించి తెలియవని ఆరోపించారు. గత ప్రభుత్వం చేసిన తప్పులే కూటమి ప్రభుత్వం చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. టీటీడీ డెయిరీ కోసం తాను 1000 గోవులు సమకూర్చుతానని సీఎం, టీటీడీకి లేఖలు పంపినా ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. ప్రజల మనోభావాలు దెబ్బతినకుండా పాలకమండలి, ప్రభుత్వం వ్యవహరించాలని డిమాండ్ చేశారు.

మహిళా సాధికారతకు చంద్రబాబు పెద్దపీట



కుప్పంలో గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేస్తున్న పీఎస్ఎం తదితరులు

కుప్పం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తారని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పీఎస్.మునిరత్నం, టీడీపీ నియోజకవర్గ విస్తరణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బీఆర్.సురేశ్‌బాబు, టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్‌లు అన్నారు. కుప్పం పురపాలక సంఘం తంబిగానిపల్లెలో శుక్రవారం ఉచిత వంట గ్యాస్ సిలిండర్ పంపిణీ పథకాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలకు ముందు చంద్రబాబు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్ పంపిణీ పథకం ప్రారంభమయిందన్నారు. మహిళలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఈ పథకం కింద అందజేస్తారని చెప్పారు. సూపర్ సిక్స్ పథకాలలో మిగిలినవి కూడా త్వరలోనే అమలవుతాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చిట్టిబాబు, మున్సిపల్ కౌన్సిలర్లు జిమ్ దాము, సోము, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

మహిళా పక్షపాతి చంద్రబాబు : చల్లా



రొంపిచెర్లలో మహిళలకు గ్యాస్ సిలిండర్ల పంపిణీలో చల్లాబాబు

రొంపిచెర్ల, నవంబరు1 (ఆంధజ్యోతి) : మహిళా పక్షపాతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని పుంగనూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం రొంపిచెర్ల బాలుర ఉన్నత పాఠశాలలో సర్పంచ్ ఆర్.ఇబ్రహీంఖాన్ ఆధ్యక్షతన సమావేశం జరిగింది. చల్లా బాబు మాట్లాడుతూ ఎన్నికల హామీలను అమలు చేయడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రానికి అప్పులు మిగిల్చారు కానీ చెప్పుకునే అభివృద్ధి ఒక్కటీ లేదన్నారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు ఉయ్యాల రమణ, మాజీ సర్పంచ్‌లు రవికుమార్‌నాయుడు, ఓబులేశ్వరరెడ్డి, ఎంపీటీసీ సంపూర్ణమ్మ, మాజీ ఎంపీటీసీ అమరనాథ రెడ్డి, నాయకులు మహాలక్ష్మి, ఇమ్రాన్‌ఖాన్, కరీముల్లా, అబూబకర్, ఎంపీడీవో మధుసూదన రెడ్డి, తహసీల్దార్ కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

కల్లూరు : పులిచెర్ల మండలం ఎల్లంకివారిపల్లిలో మహిళలకు ఉచిత సిలిండర్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీటీసీ మునికృష్ణమనాయుడు, టీడీపీ నాయకులు గోపినాయుడు, ధనుంజయనాయుడు లాంఛనంగా ప్రారంభించారు. టీడీపీ నాయకులు తేజ, మునిరాజనాయుడు, రవినాయుడు పాల్గొన్నారు.

చౌడేపల్లె : చౌడేపల్లెలో శుక్రవారం ఉచిత గ్యాస్ సిలిండర్‌ను టీడీపీ మండ లాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి లబ్ధిదారుకు అంద జేశారు. స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కల్యాణ మండపానికి విరాళం



సోమల, నవంబరు 1: సోమల స్వయంభేశ్వరస్వామి ఆలయానికి అనుబంధంగా నిర్మాణంలో ఉన్న శివపార్వతుల కల్యాణ మండప నిర్మాణానికి శుక్రవారం రాగ్గారి మునిశర్వణ్ రూ. 15,016 విరాళాన్ని ఆలయ ధర్మకర్త బీవీ సోమశేఖర్‌కు అందజేశారు. అలాగే పారపట్ల మహేష్ రూ.5016 అందజేశారు.

పుంగనూరులో చైన్ స్నాచింగ్

పుంగనూరు, నవంబరు1(ఆంధ్రజ్యోతి): ఓ మహిళ మెడలోని 15 గ్రాముల బంగారు చైన్‌ను దుండగులు లాక్కెళ్లిన ఘటన పుంగనూరులో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. రామసముద్రం మండలం మినికి గ్రామానికి చెందిన నాగజ్యోతి పుంగనూరుకు వచ్చి తిరుగు ప్రయాణంలో పుంగమ్మ చెరువు కట్టపై బస్సు కోసం ఎదురు చూస్తుండగా ఇద్దరు దుండగులు హెల్మెట్ ధరించి బైకులో వచ్చి ఆమె మెడలోని బంగారు గొలుసు లాక్కెళ్లారు. బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అనుమానాస్పదస్థితిలో ఒకరి మృతి

వి.కోట, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): వి.కోట పట్టణం ఓ మసీదు సమీపంలోని మురుగునీటి కుంటలో కుళ్లిన శవాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. శవం పూర్తిగా కుళ్లి ఉండడంతో మృతుడు ఎవరన్నది గుర్తించేందుకు కష్టతరంగా మారింది. పోలీసులు మృతదేహాన్ని ఆస్పత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా దీపావళి సంబరాలు




కుప్పంలో దీపావళి సంబరాలు, బైరెడ్డిపల్లెలోని ఓవీధిలో కాకరొత్తులు కాల్చుతున్న చిన్నారులు

కుప్పం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కుప్పంలో గురు, శుక్ర వారాల్లో ప్రజలు దీపావళి వేడుకను సంప్రదాయబద్ధంగా చేసుకున్నారు. కొందరు గురువారమే నరక చతుర్దశి, వరలక్ష్మీ వ్రతాలను జరుపుకోగా, మరికొంత మంది వరలక్ష్మీ వ్రతాన్ని శుక్రవారం జరుపుకొన్నారు. పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ముత్తైదువలు ఇళ్లల్లో కలశం స్థాపించి, నోముల దారాలు ఉంచి, పిండివంటలు చేసి నోములు నోచుకున్నారు. దీపావళి రెండు రోజులూ ప్రతి ఇల్లూ బంధుమిత్రులతో, పిల్లాపాపల సందడితో కళకళలాడింది.

బైరెడ్డిపల్లె : బైరెడ్డిపల్లె మండలంలో గురు,శుక్రవారం దీపావళి పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ఉదయాన్నే స్నానాలాచరించి కొత్తదుస్తులు ధరించి ఇళ్లముంగిట గడపల్లో దీపాలు వెలిగించారు. ఇళ్లలో లక్ష్మీదేవి ప్రతిమను కొలువుదీర్చి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి నోములు చేశారు. ఆలయాల్లో కూడా మహిళలు గౌరీవ్రతం నోములు భక్తిశ్రద్ధలతో చేశారు. పిల్లలు పెద్దలతో కలసి టపాకాయలు కాల్చి సంబరంగా గడిపారు.

రోడ్డు ప్రమాదాల్లో నలుగురికి తీవ్రగాయాలు

వి.కోట, నవంబరు1(ఆంధ్రజ్యోతి): వి.కోట-పల మనేరు ప్రధాన రహదారిలో కస్తూర్తినగరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో బైరెడ్డిపల్లె మండలం గంగినేపల్లెకు చెందిన లోకేష్, గౌరీ ప్రసాద్‌లు తీవ్రంగా గాయపడ్డారు. గురువారం సాయంత్రం బైరెడ్డిపల్లె నుంచి వి.కోట వైపు వస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఓ లారీ కస్తూరినగరం సమీపంలో ఢీకొంది. స్థానికులు గాయపడ్డ వారిని వి.కోట ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అనంతరం వారి పరిస్థితి విషమంగా ఉండటంతో తిరుపతికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి కారణమైన లారీని సీజ్ చేసి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ సోమశేఖర్ తెలిపారు.

చౌడేపల్లె : ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలైన ఘటన చౌడేపల్లె మండలంలో శుక్రవారం జరిగింది. పలమనేరుకు చెందిన భానుప్రకాష్, సుజాతలు ద్విచక్రవాహనంలో పుంగనూరుకు వెళుతున్నారు. బిల్లేరుకు చెందిన మాజీ వలంటీర్ శ్యామల, ఆమె కుమారుడు ఋషికేశవ(13) పొలం వద్ద నుంచి ద్విచక్ర వాహనంలో ఇంటికి వస్తున్నారు. ఈ క్రమంలో ఈ రెండు ద్విచక్ర వాహనాలు బిల్లేరు వద్ద ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఋషికేశవకు, భానుప్రకాష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని పుంగనూరు ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్సలు కల్పించారు. మెరుగైన చికిత్స కోసం భానుప్రకాష్‌ను కుటుంబ సభ్యులు తిరుపతికి తరలించారు.

శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు



చౌడేపల్లె, అక్టోబర్1 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా రాహుకాల పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు అమ్మవారికి ప్రత్యేకంగా పంచామృతాభిషేకాలు, పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు రాహుకాల పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ ఈవో ఏకాంబరం భక్తుల ఏర్పాట్లను, అన్నదానం కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

వైష్ణవిదేవికి ప్రత్యేక పూజలు



చౌడేపల్లె, అక్టోబర్1(ఆంధ్రజ్యోతి) : పుదిపట్లలో వెలసిన వైష్ణవిదేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృతాభిషేకాలు నిర్వహించి, అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయ నిర్వహకులు వినోద్‌కుమార్ రెడ్డి, శ్రావణిలు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

అయ్యాఎస్ అనకపోతే ట్రాన్స్‌ఫర్ చేయిస్తా!

● ఐఏఎస్ అధికారికి కూటమి నేత దబాయింపు

తిరుపతి , నవంబరు1 (ఆంధ్రజ్యోతి):జగన్ ప్రభుత్వంలో ఐదేళ్లూ అధికారుల మీద దబాయింపు పాలన చూసిన కొందరు కూటమి నేతలు, మేం మాత్రం తక్కువా అన్నట్టుగా అదే మార్గాన్ని అనుసరించే ప్రయత్నం చేస్తున్నారు. తిరుపతి నగరంలోని ఒక పార్టీ నాయకుడు ఏకంగా ఐఏఎస్ అధికారి అయిన కార్పొరేషన్ కమిషనర్‌నే దబాయిస్తున్నాడనే ప్రచారం జరుగుతోంది. కాంట్రాక్ట్ వర్క్‌లు ఇవ్వండని అడగడమే గాక, తాను చెప్పిన వారిని బదిలీ చేయాలంటూ అడిగినట్లు తెలిసింది. అంతటితో సరిపెట్టుకోకుండా 'నాకు కార్పొరేషన్ ఆఫీస్‌లో ఛాంబర్ ఏర్పాటు చేయండి' అని కూడా ఆదేశించారని తెలియడంతో అందరూ నివ్వెర పోయినట్లు సమాచారం. పార్టీ నాయకులకు ఛాంబర్లు ఇవ్వడం కుదరదని అధికారి స్పష్టం చేయడంతో, చిర్రెత్తిపోయిన ఆ నాయకుడు ఆమె మీద ఇటీవల తిరుపతికి వచ్చిన జిల్లా ఇన్‌చార్జి మంత్రికి ఫిర్యాదు చేశారు. అ ఆధికారి పెళ్లికి అప్పట్లో జగన్మోహన్ రెడ్డి హాజరైన ఫొటోలను మంత్రికి చూపించి, ఆమె మన పార్టీకి వ్యతిరేకం అంటూ ఆమెను బదిలీ చేసేయాలని కూడా కోరడం విశేషం. జగన్ ప్రభుత్వంలో కొందరు కమిషనర్లు వైసీపీ నాయకులకు అయ్యాఎస్ ల్లా వ్యవహరించిన తీరు అందరికీ తెలిసిందే. ప్రస్తుత తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా ఎన్.మౌర్య మాత్రం ఐఏఎస్ అధికారిగా వ్యవహరిస్తున్నారన్న పేరుంది. తాము అడిగే గొంతెమ్మ కోర్కెలన్నింటినీ తీర్చకపోవడంతో కొందరు నాయకులు ఉడికిపోతున్నారు.

వైసీపీ అధ్యక్షుడిగా రేపు భూమన ప్రమాణస్వీకారం

తిరుపతి రూరల్, నవంబరు1 (ఆంధ్రజ్యోతి): వైసీపీ జిల్లా నూతన అధ్యక్షుడిగా భూమన కరుణాకరరెడ్డి ఆదివారం బాధ్యతలు చేపట్టనున్నారు. ఇందుకోసం తిరుపతి రూరల్ మండలంలో 150 జాతీయ రహదారిని ఆనుకుని సదరన్ స్పైస్ హోటల్‌కి సమీపంలో బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు.

వరసిద్ధుడి అన్నదానానికి రూ.లక్ష విరాళం

ఐరాల(కాణిపాకం), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి తిరుపతికి చెందిన సప్తగిరి గ్రామీణ బ్యాంకు విశ్రాంత చీఫ్ మేనేజర్ మనోహర శుక్రవారం రూ.1,00,116లను విరాళంగా అందించారు.

సంక్షేమ పథకాల అమలు భేష్: టీడీపీ


మీడియాతో మాట్లాడుతున్న కోదండయాదవ్, మోహన్‌రాజ్

చిత్తూరు అర్బన్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ పథకాల అమలు భేషుగ్గా ఉందని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయాదవ్, జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్ అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన మాట ప్రకారం సూపర్‌సిక్స్‌లో భాగంగా ఒక్కో పథకం అమలు చేస్తుండటంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. దీపావళి పండగ రోజున శ్రీకాకుళం జిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం ప్రారంభించడం జరిగిందన్నారు. మేషాక్, తదితరులు పాల్గొన్నారు.

జగన్ హయాంలో దోచేశారు: థామస్


కేఎంపురంలో లబ్ధిదారుకు పింఛను సొమ్ము అందజేస్తున్న ఎమ్మెల్యే థామస్

వెదురుకుప్పం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): 'జగన్ హయాంలో రాష్ట్ర ఖజానా మొత్తాన్ని దోచేశారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారు' అని గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వీఎం థామస్ మండిపడ్డారు. శుక్రవారం కార్వేటినగరం మండలం కేఎంపురంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల సొమ్మును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు, గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. కేఎంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆగిపోయిన మరుగుదొడ్లు, అదనపు తరగతి గదుల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ స్వరూపరాణి, కార్వేటినగరం టీడీపీ చెంగల్రాయ యాదవ్, ప్రధానకార్యదర్శి రాజేంద్రరెడ్డి, ఎస్సీ సెల్ ప్రధానకార్యదర్శి చెంగల్రాయులు, తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బీగాల రమేష్, టీడీపీ నాయకులు తిరుమలయ్య, ప్రసాద్, మహేష్, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవం



చిత్తూరు సెంట్రల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఏఐటీయూసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని గురువారం చిత్తూరులోని గాంధీ విగ్రహ కూడలిలో ఘనంగా నిర్వహించారు. జిల్లా గౌరవ అధ్యక్షుడు నాగరాజు మాట్లాడుతూ.. పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెప్పారు. నాయకులు మణి, గోపినాథ్, చంద్ర, రమాదేవి, ఆర్ముగం, విజయ్, రఘు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయం: ఎమ్మెల్యే

శ్రీరంగరాజపురం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): పేదల సంక్షేమమే చంద్రబాబు ధ్యేయమని జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ అన్నారు. ఎస్ఆర్‌పురంలో దీపం-2 పథకంలో భాగంగా లబ్ధిదారులకు ఉచిత వంట గ్యాస్ సిలిండర్లను శుక్రవారం పంపిణీ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో నాయకులు దోచుకోవడం, దాచుకోవడం తప్ప అభివృద్ధి ఏమీ చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లోకనాథం పిళ్లై, ఎంపీడీవో మోహన మురళి, టీడీపీ మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, గ్యాస్ ఏజెన్సీ యాజమాని భాస్కర్ నాయుడు, రాజశేఖర్ నాయుడు, రుద్రప్ప నాయుడు, మునివర్ధనాయుడు, గుండయ్య, బాలాజీ నాయుడు, ఎన్.కుమార్, రమణ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలుడి ఆలయంలో దీపావళి ఆస్థానం


తిరుచ్చిపై రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలుడు

వెదురుకుప్పం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరంలోని రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో గురువారం దీపావళి ఆస్థానం నిర్వహించారు. ప్రత్యేక పూజలయ్యాక ఉత్సవర్లను తిరుచ్చిపై అధిష్ఠింపజేసి పుర వీధుల్లో ఊరేగించారు. స్థానికులు ఇంటింటా కర్పూర హారతులు పట్టారు. ఏర్పాట్లను ఆలయ అధికారి సురేష్‌కుమార్ పర్యవేక్షించారు.

'చంద్రబాబు సీఎంగా లభించడం మన అదృష్టం'

గంగాధరనెల్లూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): రోజుకు 18 గంటలు పనిచేసే చంద్రబాబు సీఎంగా లభించడం మన అదృష్టమని జీడీనెల్లూరు ఎమ్మెల్యే థామస్ అన్నారు. మోత రంగనపల్లెలో లబ్ధిదారులకు పింఛను సొమ్ము అందజేశారు. నేతలు వెంకటేష్, శ్రీధర్‌యాదవ్, దేవసుందరం, స్వామిదాస్, రాంబాబురెడ్డి, జ్యోతిరెడ్డి, మురళీశ్వర్‌రెడ్డి, పుష్పరాజ్, దేవరాజులునాయుడు, కోదండరెడ్డి, మునిరాజులుయాదవ్, కృష్ణారెడ్డి, పద్మనాభరెడ్డి, ఆంజినేయులు శెట్టి, తులసిరెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, గిరిబాబురెడ్డి, ప్రసాద్‌నాయుడు, చంద్రబాబుగౌడ్, లక్ష్మీపతినాయుడు, సుబ్రహ్మణ్యం, ఆర్ముగం, ప్రకాష్, చిదంబరం, ఉలగనాథం పాల్గొన్నారు.



ఉక్కు మనిషికి ఘన నివాళి

చిత్తూరు కల్చరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఉక్కుమనిషి, సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గురువారం ఆయనకు ఘన నివాళి అర్పించారు. నెహ్రూ యువ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా యువజన శాఖ అధికారి ప్రదీప్‌కుమార్, కేంద్రం అధికారి బాబురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురంలో మూడు టీడీపీ లైఫ్‌టైమ్ సభ్యత్వాలు


థామస్ సమక్షంలో సభ్యత్వాలు తీసుకున్న టీడీపీ నాయకులు

శ్రీరంగరాజపురం, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్‌పురంలో ఎమ్మెల్యే థామస్ ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లైఫ్ టైమ్ సభ్యత్వాన్ని టీడీపీ సీనియర్ నాయకుడు బత్తాల (బీకేపిఎన్) మునివర్ధ నాయుడు, ఎస్ఆర్ పురం పార్టీ అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, మాజీ అధ్యక్షుడు రుద్రప్ప నాయుడులు రూ.లక్ష చొప్పున రూ.3లక్షలు చెల్లించి తీసుకున్నారు. వీరిని ఎమ్మెల్యే అభినందించారు.

రోడ్డుపైనే మురుగు

బంగారుపాళ్యం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పాలమాకులపల్లె వద్ద రోడ్డుపైనే మురుగు ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జాతీయ రహదారి నిర్మాణ కాంట్రాక్టర్లు రహదారిని అనుకుని ఉన్న సర్వీసు రోడ్డు పక్కన కాలువను ఏర్పాటు చేయకపోవడంతో గ్రామంలోని మురుగంతా రోడ్డుపైనే ప్రవహిస్తోంది. అలాగే ఆండారెడ్డిపల్లె వద్ద కొంతకాలంగా జాతీయ రహదారిపైనే మురుగు ప్రవహించడంతో రోడ్డుపై గుంతలు ఏర్పడి సుమారు 40 నుంచి 50 మంది వాహనదారులు ప్రమాదాలకు గురైన సంఘటనలు ఉన్నాయి. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులకు మొరపెట్టుకున్నా.. ఫలితం లేదని స్థానికులు వాపోతున్నారు. ఇకనైనా ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.


పాలమాకులపల్లె, ఆండారెడ్డిపల్లె వద్ద జాతీయ రహదారిపైనే ప్రవహిస్తున్న మురుగు

కోదండ రామాలయంలో పవిత్రోత్సవాలు ప్రారంభం



చిత్తూరు కల్చరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కోదండ రామాలయంలో శుక్రవారం పవిత్రోత్సవాలు ఆరంభం య్యాయి. ఈవో సుబ్రమణ్యం నాయుడు పర్యవేక్షణలో అర్చకులు వేణగోపాల్ బృందం అంకురార్పణ, గణపతి పూజ, హోమం, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ సిబ్బంది తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఉరుస్తున్న వెటర్నరీ ఏడీ హాస్పిటల్ భవనం

- ఇబ్బంది పడుతున్న సిబ్బంది


బీటలు వారిన గోడలు



వెటర్నరీ ఏడీ హాస్పిటల్ భవనం

గంగాధరనెల్లూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గంగాధరనెల్లూరులోని వెటర్నరీ ఏడీ హాస్పిటల్లోని పక్కా భవనాల గదులు వర్షాలకు ఉరుస్తున్నాయి. దీనివల్ల ఏడీతోపాటు సిబ్బందీ ఇబ్బంది పడుతున్నారు. తొలుత ఇక్కడ వెటర్నరీ సబ్‌సెంటర్ ప్రారంభమైంది. తర్వాత హాస్పిటల్‌గా అనంతరం వెటర్నరీ ఏడీ హాస్పిటల్ స్థాయికి అప్‌గ్రేడ్ అయింది. జీడీనెల్లూరు మండలంలోని ఎట్టేరి, తూగుండ్రం, సిద్ధేశ్వరకొండ, పాలసముద్రం మండలంలోని వెటర్నరీ హాస్పిటల్స్ ఈ ఏడీ పరిధిలోకి వస్తాయి. ఈ హాస్పిటల్ భవనానికి ఆనుకునే ఉన్న పోలీస్‌స్టేషన్‌లో కొన్నాళ్ల క్రితం జిలెటిన్ స్టిక్స్ పేలాయి. దీనివల్ల చుట్టుపక్కల ఉన్న భవనాలతోపాటు వెటర్నరీ హాస్పిటల్ భవనం గోడలు కూడా బీటలు వారాయి. కిటికీలూ కొంతవరకు ధ్వంసమయ్యాయి. కాలక్రమేణా ఈ భవనాల నిర్వాహణను గాలికొదిలేయడంతో మోల్డింగ్‌కు ఉన్న సిమెంట్ పెచ్చులు ఊడిపోయి కమ్మీలు కనిపిస్తున్నాయి. వర్షం కురిసినప్పుడల్లా భవనంలోని పలు గదులు ఉరుస్తున్నాయి. రికార్డులు, మందులు తడిచిపోతున్నాయి. హాస్పిటల్ లోపలి గోడలు సైతం ఊటెక్కిపోయి ఒక్కోసారి కరెంట్ షాక్ కొడుతున్నాయి. ఇకనైనా ఈ సమస్యలను పరిష్కరించాల్సి ఉంది.


ఊటెక్కిన గోడలు



నగరంలో దీపావళి సందడి

చిత్తూరు కల్చరల్, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): నగరంలో గురువారం దీపావళి పండగ సందడి నెలకొంది. అలాగే గురు, శుక్రవారాల్లో వివిధ ఆలయాల్లో కేదారినాథగౌరీ వ్రతాన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయాల్లో భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు.

బంగారుపాళ్యంలో..


ముత్యాలమ్మ ఆలయంలో జరిగిన కేదారినాథ గౌరీవ్రతంలో మహిళలు


చిత్తూరు చర్చివీధిలో పూజా సామగ్రితో జనం

బంగారుపాళ్యం: మండలకేంద్రంలోని ముత్యాలమ్మ, తగ్గువారిపల్లెలోని దండుమారియమ్మ ఆలయాల్లో శుక్రవారం కేదారినాథగౌరీ వ్రతాన్ని భక్తులు నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసులు, మురళి, కార్తిక్‌లు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ


నగరిలో గ్యాస్ సిలిండర్ పంపిణీ చేస్తున్న ఆర్డీవో, నాయకులు

నగరి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సూపర్‌సిక్స్‌లో భాగంగా దీపం-2 కింద మహిళలకు ఉచిత వంట గ్యాస్ సిలిండర్ల పంపిణీ కార్యక్రమం స్థానిక మెప్మా కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఆర్డీవో భవానీశంకరి మాట్లాడుతూ.. నగరి పరిధిలో 26వేల మంది మహిళలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్నారన్నారు. టీడీపీ నాయకులు జ్యోతినాయుడు, గుణశేఖర్, సేరుష్, బాలాజీ, కమిషనర్ కృష్ణారెడ్డి, తహసీల్దారు రవికుమార్, ఎంపీడీవో సతీష్, మెప్మా అధికారులు పాల్గొన్నారు.

నిండ్ర: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ శేషగిరిరావు, టీడీపీ నాయకులు రవినాయుడు, విజయ్‌కుమార్, బాబుయాదవ్, జగన్, రఘురాం పరదేశి, భాస్కర్, మహేష్, కోటేశ్వరరావు, దేవాన్ తదితరులు పాల్గొన్నారు.

'చంద్రన్న దీపావళి కానుక' పంపిణీ



నగరి నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): నగరి మున్సిపాలిటీలోని ఒకటో వార్డులో తెలుగు మహిళలకు, మూడో వార్డులో తెలుగు యువతకు చంద్రన్న దీపావళి కానుక పేరుతో స్వీట్‌బాక్స్‌ను, రూ.500లను టీడీపీ నాయకుడు రామానుజం చలపతి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లత, తదితరులు పాల్గొన్నారు.

జోరుగా 'టీడీపీ సభ్యత్వ నమోదు'


జీవితకాల సభ్యత్వం తీసుకున్న వాసునాయుడు

పాలసముద్రం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జోరుగా జరుగుతోందని మండల ప్రధాన కార్యదర్శి శేఖర్‌రాజు తెలిపారు. శుక్రవారం మండల టీడీపీ కార్యాలయంలో పార్లమెంటు పార్టీ కార్యదర్శి వాసునాయుడు, వెంగళరాజుకుప్పం మాజీ సర్పంచ్ మోహన్‌రాజు రూ.లక్ష చెల్లించి జీవితకాలం సభ్యత్వం తీసుకున్నారన్నారు.

పీహెచ్‌సీల్లో డీఎంహెచ్‌వో తనిఖీలు


కత్తిరపల్లెలో రికార్డులు పరిశీలిస్తున్న ప్రభావతిదేవి

వెదురుకుప్పం, నవంబరు 1 (ఆంధ్ర జ్యోతి): కార్వేటి నగరం మండలం కత్తిరపల్లె పీహెచ్‌సీని గురువారం డీఎంహెచ్‌వో ప్రభావతి దేవి తనిఖీ చేశారు. రికార్డులను, ఓపీ వివరాలను పరిశీలించారు. డాక్టర్లు భువనేశ్వరి, హేమశ్రీ, సీహెచ్‌వో రాజేశ్వరి, గౌరి తదితరులున్నారు.

శ్రీరంగరాజపురం: ఆరిమాకులపల్లె పీహెచ్‌సీని గురువారం డీఎంహెచ్‌వో తనిఖీ చేశారు. డాక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, డాక్టర్ సందీప్, డాక్టర్ గౌరి తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన మహిళ మృతి


ప్రమీల (ఫైల్ ఫొటో)

పూతలపట్టు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గాయపడి చికిత్స పొందుతున్న మహిళ శుక్రవారం మృతి చెందారు. ఐరాల మండలం పుల్లూరుకు చెందిన ప్రమీల (60) తన కూతురు మల్లికలు గతనెల 26వ తేదీన పని నిమిత్తం పూతలపట్టు మండలం తిమ్మిరెడ్డిపల్లెకి వచ్చి, తిరిగి స్వగ్రామానికి ద్విచక్ర వాహనంలో బయల్దేరారు. తేనేపల్లె చెరువు వద్దకొచ్చేసరికి ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు ప్రమీల మెడలోని బంగారు చైన్‌ను లాగారు. దీంతో ఆమె రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడగా చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు.

ద్విచక్రవాహనం ఢీకొని మహిళకు తీవ్రగాయాలు

క్రైం కార్నర్

పాలసముద్రం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ద్విచక్రవాహనం ఢీకొని ఓ మహిళకు తీవ్ర గాయాలయ్యాయి. ఏఎస్ఐ రవి తెలిపిన వివరాల మేరకు.. ఎస్ఆర్ఆర్ కండ్రిగకు చెందిన గణపతి నాయుడు భార్య దొరసానమ్మ (57) బలిజకండ్రిగ నుంచి గురువారం సాయంత్రం స్వగ్రామానికి కాలినడకన బయల్దేరారు. గ్రామ సమీపానికి వచ్చేసరికి తమిళనాడుకు చెందిన ఓ ద్విచక్రవాహనదారుడు(టీఎన్ ఎవి 2080) ఆమెకు ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. దీన్ని చూసిన వాహనదారుడు వాహనాన్ని వదిలి పారిపోయాడు. బాధితురాలిని తమిళనాడు షోలింగర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండటంతో చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ తెలిపారు.

పేకాట స్థావరంపై దాడులు: ఒకరి అరెస్టు

యాదమరి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పేకాట స్థావరంపై దాడులు చేసి, ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం నర్రాపూరు గ్రామ శివారులోని ఓ మామిడితోపులో పేకాడుతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఎస్ఐ ఈశ్వర్ తన సిబ్బందితో కలిసి దాడిచేసి చిత్తూరు జానకారపల్లెకి చెందిన అరుణ్‌ను అరెస్టు చేశారు. సంఘటనా స్థలం నుంచి రూ.2100 స్వాధీనం చేసుకున్నారు. కాగా, కోణాపల్లెకు చెందిన రమేష్ పరారయ్యాడని ఎస్ఐ తెలిపారు.

ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్: రూ.4లక్షల నష్టం

వెదురుకుప్పం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఓ ఇంట్లో విద్యుత్ సర్క్యూట్ కారణంగా రూ.4లక్షల వరకు నష్టం జరిగిందని స్థానికులు తెలిపారు. కార్వేటినగరం మండలం కేఎంపురానికి చెందిన కృష్ణారెడ్డి ఇంటిలో గురువారం అర్ధరాత్రి దాటాక విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. దీంతో బీరువాలోని బంగారు ఆభరణాలు, వెండి 300 గ్రాములు, దుస్తులు కాలిపోయాయి. ఈ ప్రమాదంలో సుమారు నాలుగు లక్షల నష్టం జరిగినట్లు బాధితులు తెలిపారు.



అసంపూర్తిగా ఆర్బీకే భవనం

పాలసముద్రం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): గంగమాంబాపురంలో నిర్మించిన రైతు భరోసా కేంద్ర (ఆర్బీకే) భవనం అసంపూర్తిగా ఉంది. గత వైసీపీ ప్రభుత్వంలో సచివాలయం, ఆర్బీకే, వెల్‌నెస్ సెంటర్ భవనాలను మంజూరు చేసింది. ఆర్బీకే భవన నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్‌కు సకాలంలో బిల్లులు మంజూరు చేయక పోవడంతో స్లాబ్ వేసి.. పనులు ఆపేశారు. భవన నిర్మాణం పూర్తి కాక పోవడంతో వ్యవసాయ శాఖ అధికారులు కూడా సచివాలయంలో ఉంటూ విధులు నిర్వహిస్తున్నారు.

టీటీడీ చైర్మన్‌గా బీఆర్‌నాయుడు నియామకంపై హర్షం


మీడియాతో మాట్లాడుతున్న టీడీపీ నేతలు

పెనుమూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): టీటీడీ చైర్మన్‌గా పెనుమూరు మండలానికి చెందిన బీఆర్‌నాయుడిని నియమించడంపై స్థానిక టీడీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కలవగుంట పంచాయతీ దిగువ పూనేపల్లె గ్రామంలో వ్యవసాయ కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగారని అన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో అడ్డంకులు ఎదురైనా ఎక్కడా బెదరకుండా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై పోరాడుతూ ప్రజల పక్షాన నిలిచి.. నేడు కలియుగ దైవం వెంకటేశ్వరస్వామికి సేవచేసే అదృష్టం దక్కడం ఆయనకు జీవితంలో అతి పెద్ద గౌరవంగా భావిస్తున్నామని చెప్పారు. మీడియా సమావేశంలో రాష్ట్ర టీఎన్‌టీయూసీ కార్యనిర్వాహక కార్యదర్శి లోకనాథ నాయుడు, మండల అధ్యక్షుడు రుద్రయ్యనాయుడు, తెలుగు మహిళా అధ్యక్షురాలు కార్జాల అరుణ, పార్లమెంటు కార్యదర్శి తలారిరెడ్డెప్ప, ఎస్ఆర్ఐ యుగంధర్, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తినాయుడు తదితరులు పాల్గొన్నారు.

గంగాధరనెల్లూరు: టీటీడీ చైర్మన్‌గా బీఆర్ నాయుడు నియామకంపై పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి ఎర్రగుంట్ల కృష్ణమనాయుడు, ఉపాధ్యక్షుడు వెంకటేష్, జిల్లా యాదసాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్‌యాదవ్, నాయకులు దేవపత్ని ధనంజయనాయుడు, రాంబాబురెడ్డి, స్వామిదాస్, దేవసుందరం, కామసాని కోదండరెడ్డి, కేతినేని లోకేష్‌నాయుడు, రుషేంద్ర రెడ్డి, నియాజ్ అలీ తదితరులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

సంక్షిప్తంగా..

అభ్యంతరాల స్వీకరణ

విజయపురం, నవంబరు 1: సాగునీటి సంఘ ఎన్నికల్లో భాగంగా ఆయకట్టు రైతుల ఓటర్ల జాబితాపై అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్టు తహసీల్దార్ కిరణ్ తెలిపారు. ఆలపాకం పెద్ద చెరువు, మాధవరం, ఆలపాక కండ్రిగ, బూచివానత్తం, ఆమగుంట, పన్నూరు, కేవీ పురం, మంగళం, గురుస్వామి చెరువు, విజయపురం, కోసలనగరం, కళియంబాకం చెరువులకు సాగునీటి సంఘ ఎన్నికలు జరగనున్నట్టు పేర్కొన్నారు. వివరాలకు ఇరిగేషన్ ఏఈఈ ప్రశాంత్‌ను సంప్రదించాలన్నారు.

ఆర్టీసీ బస్సు వేళలు మార్చండి

గుడిపాల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు వేళలను మార్చాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డికి శుక్రవారం నరహరిపేట జడ్పీ హైస్కూల్ విద్యాకమిటీ చైర్మన్ టి.ఆర్.డిల్లీబాయి వినతిపత్రం ఇచ్చారు. చిత్తపార బస్సు విద్యార్థుల సౌకర్యార్థం సాయంత్రం నాలుగు గంటలకు పాఠశాల వద్దకు చేరుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

బురద రోడ్లకు మోక్షం

విజయపురం, అక్టోబరు 1: బూచివానత్తంలో బురదతో నిండిన రోడ్లకు స్టోన్ క్రషర్ నుంచి డస్ట్‌ను స్థానిక సర్పంచ్ తోలించి, చదును చేయించడంతో కొంతవరకు ఉపశమనం లభించిందని గ్రామస్థులు తెలిపారు. సిమెంటు రోడ్డు వేస్తే శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు.

అన్నదానానికి రూ.లక్ష విరాళం

ఐరాల(కాణిపాకం), నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి తిరుపతికి చెందిన సప్తగిరి గ్రామీణ బ్యాంకు విశ్రాంత చీఫ్ మేనేజర్ మనోహర శుక్రవారం రూ.1,00,116లను విరాళంగా అందించారు. దాతకు సూపరింటెండెంట్ కోదండపాణి దర్శన ఏర్పాట్లు చేశారు.

పదవీ విరమణ సన్మానం

శ్రీరంగరాజపురం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): ఎస్ఆర్‌పురం మండలం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు జి.కె.రమణమూర్తి పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా రమణమూర్తి దంపతులు ఉపాధ్యాయులు సన్మానించారు. హెచ్ఎం ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంకాల పరమేశ్వరికి పాలాభిషేకం

వెదురుకుప్పం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం డైట్ సమీపంలో ఉన్న అంకాల పరమేశ్వరికి శుక్రవారం పాలాభిషేకం,పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

వృద్ధులకు అన్నదానం

వెదురుకుప్పం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరంలోని వృద్ధాశ్రమంలోని వృద్ధులకు చంద్రశేఖర్ అనే వ్యక్తి శుక్రవారం అన్నదానం చేశారు. పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు.

పెన్షన్ యాప్ పనిచేయక తిప్పలు

వెదురుకుప్పం, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): పెన్షన్ యాప్ సరిగా పనిచేయక శుక్రవారం వెదురుకుప్పం మండలంలో సిబ్బంది తిప్పలు పడ్డారు. ఉదయం చాలా చోట్ల యాప్ పనిచేయని కారణంతో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల లబ్ధిదారులు నిరీక్షించాల్సి వచ్చింది.

ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోరా?

గుడిపాల, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిత్తూరు - వేలూరు జాతీయ రహదారిలో ఎంసీఆర్ క్రాస్, పానాటూరు వద్ద రోడ్డు గుంతలమయంగా ఉంది. దీనివల్ల ఇటు ప్రయాణికులు, అటు వాహనదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఏదైనా ప్రమాదాలు జరిగితే అత్యవసరంగా వేలూరు సీఎంసీకి వెళ్లాలన్నా.. 190 రామాపురం సీఎంసీకి రావాలన్నా గంటలకొద్దీ ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా రాత్రివేళల్లో పల్లం, మిట్ట తెలియక, పడిలేచి గాయాలపాలౌతున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు సమస్యను పరిష్కరించాల్సి ఉంది.


పానాటూరు వద్ద గుంతలమయమైన రోడ్డు

రష్యా దేశస్తుల రాహుకేతు పూజ



జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని శుక్రవారం రష్యాకు చెందిన పది మంది భక్తులు దర్శించుకున్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. వీరు రూ.750 టిక్కెట్‌తో రాహుకేతు సర్పదోష నివారణ పూజలు చేయించుకున్నారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. వేదపండితులు వారిని ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామి అమ్మవార్లను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని వారు పేర్కొన్నారు. ఆలయ శిల్పకళ ఎంతో అద్భుతంగా ఉందన్నారు.

- శ్రీకాళహస్తి, ఆంధ్రజ్యోతి

శివాలయ శిథిలాలు కాపాడుకోవాలి

ఇది 400 ఏళ్ల నాటి శివాలయం. ఈ శిథిలాలను కాపాడుకోవాలని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అభిప్రాయపడ్డారు. చంద్రగిరి మండలం శానంబట్లలోని స్వర్ణముఖినది ఒడ్డున ఈ శివాలయ శిథిలాలున్నాయి. క్రీస్తుశకం 16-17 శతాబ్దాల నాటి ఒక ఫర్లాంగు పొడవు, అడుగున్నర వెడల్పు గల రాతి కోట గోడ ఆనవాళ్లు, వరదలకు నేలమట్టమైన ఆలయ శిథిలాలను శుక్రవారం ఆయన ఎస్వీయూ విశ్రాంత తెలుగుశాఖాధిపతి పేటశ్రీతో కలిసి పరిశీలించారు. చారిత్రాక ప్రాధాన్యం గల విజయనగరం కాలానికి చెందిన కోటగోడలు, ఆలయ శిథిలాలను పునరుద్ధరించి భావితరాలకు అందించాలని గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. వీరితో పాటు చరిత్ర పరిశోధకులు పాములపాటి శ్రీనాథ్‌రెడ్డి, ప్రకాష్, శ్రీకాంత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

- చంద్రగిరి, ఆంధ్రజ్యోతి



వెలుగుల దీపావళి













రాత్రి వేళ.. ఎప్పటిలా ఉండే లైట్లతో పాటు టపాసుల వెలుగుల్లో తిరుపతి నగరం ఎలా ఉండిందనడానికి ఈ చిత్రాలే నిదర్శనాలు. దీపావళి సందర్భంగా గురు, శుక్రవారాల్లో రాత్రి సమయాన రంగురంగుల వెలుగులతో నగరం దేదీప్యమానంగా వెలిగిపోయింది. చూపరులకు కనువిందు చేసింది. కాగా, పండుగ వేళ పల్లె పట్నం అనే తేడాలేకుండా జిల్లా అంతటా టపాసులతో మోతెక్కించారు. రాత్రివేళ శబ్దంతో పాటు వెలుగునిచ్చే టపాసులు కాల్చారు.

- తిరుపతి, ఆంధ్రజ్యోతి

శాస్త్రోక్తంగా కేదారి గౌరీదేవి వ్రతం

శ్రీకాళహస్తి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా కేదారి గౌరీదేవి వ్రతాన్ని నిర్వహించారు. ఆలయంలో పార్వతీదేవి అమ్మవారిని శ్రీకృష్ణదేవరాయ మండపంలో కొలువుదీర్చారు. అభిషేక పూజల అనంతరం కలశస్థాపనచేసి వ్రతం చేపట్టారు. అమ్మవారికి మంత్రపుష్పం, నైవేద్యం సమర్పించారు. మహిళా భక్తులు పెద్దసంఖ్యలో హాజరై వ్రతం చేశారు. నోములు నోచుకుని నోముదారాలు స్వీకరించారు. ఈవో చంద్రశేఖర్ ఆజాద్, ఆలయ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో అమ్మవారి ఆలయాల్లో, తమ ఇళ్ల వద్ద పలువురు నోములు నోచుకున్నారు.





శ్రీకాళహస్తీశ్వరాలయంలో నోములు నోచుకుంటున్న మహిళలు

బాణసంచా కాల్చే క్రమంలో రేకు గుచ్చుకుని బాలుడి మృతి

- పలు ప్రాంతాల్లో 14 మందికి తీవ్ర గాయాలు

తిరుపతి(వైద్యం), నవంబరు 1(ఆంధ్రజ్యోతి): దీపావళి సందర్భంగా టపాసులు కాల్చే క్రమంలో 14 ఏళ్ల బాలుడు మృతిచెందగా, మరో 14 మందికి తీవ్ర గాయాలయ్యాయి. పుత్తూరు మండలం గోపాలకృష్ణపురం ఎస్టీ కాలనీకి చెందిన చరణ్(14) గురువారం రాత్రి రేకుపై టపాసు పెట్టి కాల్చాడు. ఆ టపాసు ధాటికి రేకు ఎగిరిపడి బాలుడి మెడపై గుచ్చుకుంది. వెంటనే కుటుంబ సభ్యులు అతడిని రుయాస్పత్రికి తీసుకొచ్చారు. మెడ లోపలి భాగం వరకు రేకు కోసుకుపోవటాన్ని గుర్తించి వైద్యులు వెంటనే శస్త్రచికిత్స చేశారు. బాలుడు చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. అలాగే పలు ప్రాంతాల్లో టపాసులు కాల్చే క్రమంలో మరో 14 మంది గాయపడి రుయాస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, టపాసులు కాల్చే క్రమంలో జరిగే ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని రుయా అధికారులు గురువారం రాత్రి నుంచి శుక్రవారం వరకు అప్రమత్తంగా ఉంటూ అత్యవసర విభాగంలో నిరంతరం ప్రత్యేక వైద్య సేవలను అందించారు.





గాయపడి, మృతిచెందిన చరణ్ - చికిత్స పొందుతున్న పలువురు బాధితులు

కళ్లలో కారం కొట్టి.. రాడ్లతో దాడి చేసి..!

- కడివేడు గ్రామంలో వ్యక్తి హత్య



వెంకటేష్ (ఫైల్ ఫొటో)

చిల్లకూరు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): చిల్లకూరు మండలం కడివేడు అరుంధతివాడలో పాత కక్షల నేపథ్యంలో గురువారం రాత్రి ఓ వ్యక్తిని దారుణంగా హతమార్చారు. స్థానికులు తెలిపిన ప్రకారం.. గోపాల్, రమణమ్మ దంపతుల కుమారుడు వెంకటేష్(35)కు, అదే ప్రాంతానికి చెందిన పొట్టేళ్ల సుబ్రహ్మణ్యం, పల్లెపాటి సాయికుమార్, సుళ్లూరు సునీల్‌తో పాత గొడవలున్నాయి. వీరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. కొంతకాలంగా హైదరాబాదులోని ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేసుకుంటున్న వెంకటేష్ దీపావళి కోసం నాలుగు రోజుల క్రితం ఇంటికి వచ్చారు. రెండు రోజుల కిందట వెంకటేష్, సుబ్రహ్మణ్యం మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలో సాయికుమార్, సునీల్‌తో కలిసి సుబ్రహ్మణ్యం గురువారం రాత్రి వెంకటేష్ ఒక్కడే ఇంట్లో ఉన్న సమయంలో కళ్లలో కారం చల్లి రాడ్లతో కొట్టి హత్య చేశారు. డీఎస్పీ రమణ కుమార్, సీఐ కిషోర్‌బాబు, ఎస్ఐ సురేష్‌బాబు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో వెంకటేష్ మృతదేహాన్ని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ పరిశీలించి వారి కుటుంబీకులకు సానుభూతిని తెలియజేశారు.

మద్యం మత్తులో తండ్రిని హతమార్చాడు

వాకాడు, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): కని పెంచిన తండ్రినే మద్యం మత్తులో ఓ కొడుకు కడతేర్చాడు. ఈ ఘటన వాకాడు మండలంలోని దుగరాజపట్నం పంచాయతీ శ్రీనివాసపురం గిరిజన కాలనీలో చోటుచేసుకుంది. ఎస్ఐ నాగబాబు తెలిపిన ప్రకారం.. తుపాకుల చిన్నరామయ్య(78), ఆయన కుమారుడు రమేష్ రోజువారీ కూలి పనులకు వెళ్లేవారు. దీపావళి పండుగ సందర్భంగా గురువారం రాత్రి తండ్రీ కొడుకులు కలసి మద్యం తాగారు. మద్యం మత్తులో వీరిద్దరి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. రాత్రి 9 గంటల సమయంలో మాటామాటా పెరిగి రమేష్ కర్ర తీసుకొని తండ్రి తలపై బలంగా కొట్టాడు. ఒక్కసారిగా చిన్నరామయ్య కుప్పకూలి ప్రాణాలు విడిచాడు. తండ్రి చనిపోవడంతో రమేష్ పరారయ్యాడు. గ్రామస్థుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



మృతిచెందిన చిన్నరామయ్య

ముక్కంటి ఆలయంలో జారిపడి భక్తురాలికి తీవ్రగాయాలు



గాయపడిన మమత

శ్రీకాళహస్తి, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో జారి పడటి మమత(40) అనే భక్తురాలు తీవ్రంగా గాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రం కామారెడ్డికి చెందిన ఈమె తిరుపతిలో నివాసం ఉంటున్నారు. గురువారం భార్యాభర్తలు ఆలయానికి రాగా.. అమ్మవారి సన్నిధి నుంచి వెలుపలకు వచ్చే సమయంలో స్వర్ణ తాపడ ఉత్సవమూర్తి వాహనల వద్ద నేలపై నూనె ఉంటంతో ఆమె జారి పడటంతో గాయపడ్డారు. శ్రీకాళహస్తిలోని ప్రైవేటు వైద్యశాలలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతికి వెళ్లారు.

బాలికకు యువకుడి వేధింపులు

- ఫోక్సో కేసు నమోదు

తిరుపతి(నేరవిభాగం), నవంబరు 1(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో ఇంటర్ చదువుతున్న ఓ బాలికను వేధిస్తున్న యువకుడిపై ఫోక్సో కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ వెంకటనారాయణ తెలిపారు. సత్యసాయి జిల్లా వేపమానుపేటకు చెందిన టి. శివకుమార్ రెడ్డివారిపల్లిలోని ఓ బాలికల పాఠశాలకు వాహనంలో సిలిండర్లు సరఫరా చేసేవాడు. అక్కడ చదివే బాలికతో పరిచయం పెంచుకున్నాడు. ఆ తర్వాత బాలిక ఇంటర్ కోసం తిరుపతిలో చేరింది. అతడు తరచూ తిరుపతికి వచ్చి ఆ బాలికతో మాట్లాడేవాడు. ఈ క్రమంలో పెళ్లి ప్రపోజల్ తేగా ఆమె ఒప్పుకోలేదు. అతడు మాత్రం వేధిస్తూనే ఉన్నాడు. దీనిపై ఆమె తల్లి తండ్రులకు చెప్పడంతో బుధవారం వారు ఈస్ట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి శివకుమార్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ చెప్పారు.

46 కిలోల గంజాయి స్వాధీనం

- నలుగురు తమిళనాడువాసుల అరెస్టు

తడ, నవంబరు 1(ఆంధ్రజ్యోతి): తడ రైల్వే స్టేషన్ వద్ద 46 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్టు చేసినట్లు సూళ్లూరుపేట సీఐ మురళీకృష్ణ తెలిపారు. ముందుగా అందిన సమాచారం మేరకు గురువారం ఉదయం తడ రైల్వే స్టేషన్ వద్ద పోలీసులు నిఘా పెట్టారు. స్టేషన్ బయట నలుగురు వ్యక్తులు బ్యాగులతో అనుమానాస్పదంగా తిరగుతుండటాన్ని గమనించి అదుపులోకి తీసుకున్నారు. బ్యాగులను తనిఖీ చేయగా గంజాయి ప్యాకెట్లు లభ్యమయ్యాయి. వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా చెన్నైలోని ఆవడికి చెందిన ఎస్.రాజరాజన్, అంబత్తూరుకు చెందిన ఎస్.తమిళమణి, చెంగల్‌పట్టు జిల్లా చేయ్యూరుకు చెందిన ఎస్.సారథి, కోయ్యంబత్తూరుకు చెందిన పి.రమేష్‌గా తెలిసింది. వీరు శ్రీకాకుళం నుంచి గంజాయిని తమిళనాడుకు తీసుకెళుతున్నట్లు వెల్లడించారు. నలుగురు వ్యక్తుల నుంచి 46 కిలోల గంజాయి, 3 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ మురళీకృష్ణ తెలిపారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా 14 రోజులు రిమాండ్ విధించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనపరచిన ఎస్ఐ కొండపనాయుడు, సిబ్బందిని సీఐ అభినందించారు.



పట్టుబడ్డ గంజాయి, నిందితులతో పోలీసులు



రన్ ఫర్ యూనిటీ



సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా పోలీసులు 'రన్ ఫర్ యూనిటీ (ఏక్తా యాత్ర)' నిర్వహించారు. తొలుత పటేల్ చిత్రపటానికి ఎస్పీ సుబ్బరాయుడు తదితరులు నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ కార్యాలయం నుంచి ప్రారంభమైన ర్యాలీ ఎస్వీ ఆర్ట్స్ కళాశాల వరకు సాగింది. దేశ సమగ్రతను కాపాడిన ఉక్కు మనిషి పటేల్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎస్పీ సూచించారు. అనంతరం వ్యాస రచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు, పోలీసులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

- తిరుపతి(నేరవిభాగం), ఆంధ్రజ్యోతి

శ్రీవారి సేవలో జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్



జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్

తిరుమల, నవంబరు1(ఆంధ్రజ్యోతి): గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్ శుక్రవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం ఆలయంలోకి వెళ్లిన ఆయన ముందుగా ధ్వజస్తంభానికి మొక్కుకుని తర్వాత గర్భాలయంలోని మూలమూర్తిని దర్శించుకున్నారు. అలాగే కోల్‌కాతా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, హ్యూమన్ రైట్స్ కమిషనర్ జస్టిస్ జ్యోతిర్మయి భట్టాచార్య,కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి కూడా గురువారం ఉదయం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.

లోకం శాంతిగా ఉండాలని ప్రార్థించా

తిరుమల, నవంబరు1(ఆంధ్రజ్యోతి): లోకం శాంతిగా, సుభిక్షంగా ఉండాలని శ్రీవారిని ప్రార్థించినట్లు కంచికామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి తెలిపారు. శ్రీవారి ఆలయంలో దీపావళి ఆస్థానంలో పాల్గొన్న ఆయన.. మీడియాతో మాట్లాడారు. ఈనెల 18 నుంచి జనవరి 1వ తేదీ వరకు అయోధ్యలో జరిగే మహా చండియాగానికి టీటీడీ కూడా సహకరిస్తోందన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో తిరుపతి నుంచి ఆయోధ్యకు శ్రీరామ యంత్రం పంపామని గుర్తుచేశారు. శ్రీవారి గర్భాలయంలోనూ శ్రీరాములవారి ఉత్సవమూర్తి విగ్రహం ఉందన్నారు. రాములవారికి తిరుమలకు ప్రత్యేక సంబంధాలున్నాయన్నారు. ఇక, టీటీడీ నూతన బోర్డులోని సభ్యులు మంచి సేవలు అందించాలని కోరారు.







ముక్కంటి ఆలయంలో 'ఆకాశదీపం'

శ్రీకాళహస్తి, నవంబరు 1 (ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరాలయంలో శుక్రవారం ఆకాశదీపం వెలిగించారు. కార్తీక మాసం పురస్కరించుకుని ప్రతి రోజు ఆకాశ దీపాన్ని వెలిగించడం సంప్రదాయం. ఇందులో భాగంగా ఊంజల్‌మండపం వద్ద కార్తీక దీపానికి పూజలుచేశాక స్థూపానికి జ్యోతిని అమర్చి ఆకాశదీపంగా ఎగురవేశారు.



జస్టిస్ జ్యోతిర్మయి భట్టాచార్య